## ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాం.. ఎమ్మెల్యే కోట్ల

**ప్యాపిలి పిబ్రవరి22 ప్రభాతవార్త:**
ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ప్యాపిలి పట్టణంలోని చెరువులకు, మెట్టుపల్లె, హుసేనాపురం గ్రామాలలో శనివారం చెరువులకు హంద్రీనీవా నీటిని నింపే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయంలో చెరువులకు హంద్రీనీవా నీటిని అందిస్తామని చెప్పిన మాట ప్రకారం నీటిని అందించామని స్పష్టం చేశారు. గ్రామాలలో అర్హులైన వారందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తిస్తాయని తెలిపారు. వేసవి కాలంలో తాగునీటి సమస్య కోసం ప్రజలు ఇబ్బందులు పడకుండ ఉండటం కోసం గోరుకల్లు రిజర్వాయర్ నుండి పైపులైన్ల ద్వార ఇంటింటికి కోళాయిలను ఏర్పాటు చేసి నీటిని అందిస్తామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు గందర గోళంగా ఉండటం వల్ల సూపర్‌సిక్స్ పథకాల అమలులో జాప్యం జరుగుతున్నదని ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికే సంవత్సరానికి మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లను ఇస్తున్నామని తెలిపారు. తల్లికి వందనం, మహిళలకు ఉచితబస్సు పథకాలను అమలు చేస్తామన్నారు. ఇచ్చిన మాట ప్రకారమే అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పించన్‌ను మూడు వేల నుండి నాలుగు వేల రూపాయలకు పెంచి ఇంటి వద్దకే వచ్చి పంపిణి చేశారని గుర్తు చేశారు. తమపై విశ్వాసం ఉండి ఓట్లు వేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేదని స్పష్టం చేశారు. ప్రజల ఆశీస్సులు ఉన్నంత వరకు సేవలను అందిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టిడిపి



నాయకులు ఖాజాపీరా, లక్ష్మినారాయణ, హుసేనాపురం తిమ్మారెడ్డి, చంద్రశేఖర్, గడ్డం ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మయూర వాహనంపై..
# పార్వతీ పరమేశ్వరులు..!



**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి22, ప్రభాతవార్త**
ఇల కైలాసమైన శ్రీగిరి పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా కొనసాగుతున్నాయి. మహాశివరాత్రిని పురస్కరించుకోని నవహ్నిక దీక్షతో పదకొండు రోజులపాటు నిర్వహించబడుతున్న బ్రహ్మోత్సవాలు నాల్గువరోజున శ్రీస్వామిఅమ్మ వార్లకు విశేష పూజలు జరిపించబడ్డాయి. తరువాత యాగశాల యందు శ్రీచండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోక కల్యాణం కోసం జపాలు, పారాయణలు చేయ బడ్డాయి. అనంతరం మండపారాధనలు, పంచావ రణార్చనలు, జపానుష్టానాలు, నిత్యహోమాలు, రుద్రహోమం, చండీహమం, కార ్యక్రమాలు ఆగమ శాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి. అదే విధంగా ఈ సాయంకాలం ప్రదోష కాలపూజలు, జపానుష్టానాలు, రుద్రపారాయణలు హోమాలు జరిపించబడ్డాయి.
**మయూరవాహనసేవ:** ఈ బ్రహ్మోత్సవాలల్లో నిర్వహించబడే వాహనసేవలలో భాగంగా శనివారంనాడు సాయంకాలం శ్రీస్వామి అమ్మవార్లకు మయూరవాహనసేవ జరిపించబడింది. ఈ సేవలో శ్రీస్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహ దేవి అలంకారం మండపంలో మయూరవాహనంపై వేంచెబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత శ్రీశైలక్షేత్ర ప్రధాన వీధులలో గ్రామొత్సవం జరిగింది. గ్రామోత్సవంలో నాధస్వరం, కోలాటం, చెక్కభజన, రాజభటులవేషాలు, కరళ చండీమేళం, కొమ్ముకొయ్యనృత్యం, ముంభాయ్ డోల్ ధిష్, విళక్కు, స్వాగత నృత్యం, వీరభద్రడోలు కవిత, జాంజ్‌పథక్(కర్ణాటక డోలు)కాళికానృత్యం, జానపద పగటి వేషాలు, నందికోలుసేవ, గొరవనృత్యం, బుట్టబోమ్మలు, తప్పెటచిందు, బీరప్పడోలు, నందికోలసేవ, ఢమురకం, చిడతలు, శంఖం, పిల్లనగ్రోవి, డోలు విన్యాసం, గిరిజన చెంచు నృత్యం, తదితర కళారూపాలను గ్రామోత్సవంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ గ్రామోత్సవంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ప్రత్యేక అధికారి అజాద్, శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు దంపతులు, అర్చకస్వాములు, వేదపండింతులు, అదికారులు, భక్తులు తదితరులు పాల్గోన్నారు.

# శ్రీశైల మల్లన్న చెంత.. భక్త జనసంద్రం..!

- తండోపా..తండాలుగా తరలివస్తున్న భక్త జనసందోహం
- నల్లమల్ల నడకదారులన్నీ.. శివ నామస్మరణం
- భక్తులతో కిక్కిరిసిపోత్తున్న శ్రీగిరి క్షేత్రం





**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి22, ప్రపబాతవార్త :**
శివ నామస్మరణం నల్లమల్ల నడక మార్గం అంతా మారుమ్రొగుతుంది. ఓం నమ:శివయా, ఓం నమ:శివయా అంటూ జనసంద్రం శ్రీశైలం మల్లన్న చెంతకు తండోపా తండాలుగా భక్త జనసందోహం తరలివస్తున్నారు. భక్తి పారవశ్యంతో అలరారుతోంది. శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను కనువిందు చేసే విధంగా పుష్పాలతో ముస్తాబు చేసారు. చికటి పడితే మల్లన్న క్షేత్రం విధ్యుత్ కాంతులతో మిరు మిట్లు గోలుపుతుంది. నల్లమల్ల నడకదారు లన్ని శివ నామస్మరణంతో ప్రజ్వరిల్లు తున్నాయి. ఇల కైలాసమైన శ్రీగిరి క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. హారహార మహదేవా శంభో శంకరా అన్న నినాదంతో పరుగుపరుగున క్షేత్రంకు చేరుకుంటున్నారు. నడక దారి మార్గలన్ని భక్తుల కోలహాలంతో కనువిందు చేస్తున్నాయి. ఈ నడక దారులన్ని దాతలచే అన్నప్రసాద వితరణ జరుగుతుంటే, దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు అవసరమైన వైధ్యశిబిరాలు, ఉచిత మంచీనీరు, తదితర సౌకర్యాలను ఏర్పాటు చేసింది. మండుటేండను సైతం లెక్కచేయకుండా వెంకటాపురం నుండి నట్టడవి మొట్ల మార్గన మల్లన్నను మనస్సులో స్మరించుకుంటూ కైలాసద్వారం వద్దకు చేరుకుంటున్నారు. అక్కడికి చేరుకున్న భక్తులకు సేద తీరేందుకు చలువ పందిళ్లు, అన్నప్రసాద వితరణ, మంచినీటి సౌకర్యం, వైద్య శిబిరాలు, అత్యవసర సమయాలకు అంబులేన్స్‌లు తదితర వంటివి ఏర్పాట్లు గావించారు. ఈ నడక దారులన్ని చిన్న, పెద్ద, ముసలి, ముతక అనే తేడా లేకుండా మల్లన్న నీ దర్శన భాగ్యం కోరకు తరలివస్తు న్నామని నీ చెంతకు చేరుకో గానే మమ్మల్ని పిల్లపాపా లతో చల్లగా దీవించుస్వామి అంటూ వేడుకుంటున్నారు. మల్లన్న వద్దకు చేరుకున్న భక్తాదులకు సలక సౌకర్యా లను ఏర్పాటు చేసి అనువైన దర్శన బాగ్యం కల్పించడం దేవసా ్థనం తీసుకోంది. శ్రీశైలక్షేత్రం నలుచేరుగుల భక్తులతో కిక్కిరిసి పోతున్నాయి. శివ మాలలో వచ్చిన స్వాములు శివదీక్ష శిబిరాలకు చేరుకోని ఇరుముడిని సమర్పిస్తున్నారు. శివస్వాములకు తగిన సమయంలో దర్శనం కల్పిస్తుండడంతో వారు పునితులౌవుతున్నారు. ఈక్రమంలోనే మరికొందరు భక్తులు పాతళగంగకు చేరుకోని పుణ్యస్నానాలు అచరించి తమ మ్రొక్కులను తీర్చుకుంటున్నారు. దర్శనం క్యూలైన్లన్ని భక్త సంద్రంతో కిటకిటాలాడుతున్నాయి. అన్న ప్రసాద వితరణ క్షేత్రంలో ఉన్న సత్రాలు, దేవస్థానం అన్నపూర్ణ భవనం, దాతలచే అన్నప్రసాద వితరణ నిరంతరం జరుగుతూనే ఉనా ్నయి. ఈక్రమంలోనే సూదూర ప్రాంతాల నుండి వచ్చిన వాహనాలకు పార్కింగ్ స్థలాలు, పుర వీధుల్లో పారిశుధ్యం, శౌచలయాలు, నిరంతర మంచినీటి సరఫరా, చలువ పందిళ్లు, భక్తుల సౌకర్యార్థం క్షేత్రంలో ఉచితంగా భక్తులు తిరిగేందుకు 10 బస్సులు, తదితర వంటి వాటిపై ప్రత్యేక దృష్టిని సారించి ఏర్పాట్లు చేసారు. భక్తులను అలరించేందుకు ప్రతి రోజు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తుంది. ప్రతి భక్తుడికి అవసరమైనన్ని లడ్డు ప్రసాదాలను దేవస్థానం అందుబాటులో ఉంచుతుంది. ఈక్రమంలోనే జిల్లా అదికారం యంత్రాంగం, దేవస్థానం సిబ్బందిని దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎం.శ్రీనివాసరావు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు విధుల్లో అప్రమత్తం చేస్తున్నారు.



## నంద్యాల విజయ డైరీ లో ప్రెస్ మీట్ కామెంట్స్...

**: కోరం లేకుండా బోర్డు మీటింగ్ ఎలా జరుపుతారు అంటూ ప్రశ్నించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**



**నంద్యాల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త ప్రతినిధి**
కోరం కావాలంటే పదిమంది సభ్యులు ఉండాలి మీరు 9 మంది సభ్యులతోనే కోరం ఉందంటూ ఎలా బోర్డు మీటింగ్ పెట్టుకుంటారు.. ముగ్గురు డైరెక్టర్లను రద్దు చేస్తూ అలాగే వాళ్ళ సొసైటీలను రద్దు చేస్తామంటే అంటున్నారు ఎందుకు వాళ్ళ సొసైటీలను రద్దు చేస్తున్నారో మాకు తెలపాలంటూ ప్రశ్నించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు..మధుసూదన్ రెడ్డిని జనరల్ బాడీ మీటింగ్ కి రాకుండా ఉన్న కూడా మీరెందుకు యాక్షన్ తీసుకోవడం లేదని నేను అడుగుతున్నాను..నన్నెవరూ ప్రశ్నించవద్దు నేను మోనార్క్ అంటే ఇక్కడ చూస్తూ ఎవరు ఊరుకోరు. ఉదయం ఏమో మీడియా ముందు గట్టిగా మాట్లాడే ఈ చైర్మన్ రాత్రి అయ్యేసరికి మా ఇంటి దగ్గరికి ఆడవాళ్లను రాయబారంగా పంపిస్తాడు కాదని చెప్పి చైర్మన్ చెప్పమను...ఊరిలో ఈ కూర్చినది నేనే ఉండాలంటూ మాట్లాడితే మాత్రం ఊరుకునేది లేదు కుర్చీలు ఎవ్వరికి శాశ్వతం కాదు డైరెక్టర్ల సొసైటీలు రద్దు చేస్తే ప్రజలే నీకు బుద్ధి చెబుతారు అని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...నేను మా తమ్ముడు ఏదో బకాయి ఉన్నాము అంటూ నోటీసులు పంపించాను అంటూ మాట్లాడుతున్నాడు. గత ఐదు సంవత్సరాలు మేము బకాయి ఉంటే ఎందుకు నోటీసు ఇవ్వలేదు అని నేను అడుగుతున్నాను..ఈ విజయ డైరీ గురించి రేపు అసెంబ్లీలో నేను మాట్లాడబోతున్నాను సీఎం చంద్రబాబు నాయుడు గారు లోకేష్ అన్నగారు ఏం నిర్ణయం తీసుకుంటారో వారికే చెప్తారు..గత కొద్దిసేపటి క్రితం చైర్మన్ ఏదో ప్రెస్ మీట్ లో నా గురించి మాట్లాడడానికి తెలిసింది ఏదైనా తప్పుగా మాట్లాడి ఉంటే మాత్రం కచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు తెలిపారు..

## బ్రిటీష్ దుష్టపరిపాలన ఎదిరించిన ఉయ్యలవాడ నరసింహారెడ్డి

**కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్తః**
బ్రిటీష్ దుష్టపరిపాలనను ఎదిరించి నిలబడిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 178 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శనివారం నగరలోని ఏక్యాంపు నందు గల ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహానికి నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, రేనాటి సూర్యుడుగా కొలువబడే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 1857నాటి మొదటి భారత స్వాతంత్ర్య యుద్దానికి పదేళ్ళ ముందే బ్రిటీష్ దుష్ట పరిపాలనపై ఎదిరించి తిరుగుబాటు చేసిన వీరుడన్నారు. ఈకార్య క్రమంలో వైసీపీ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.



## పైలెట్ ప్రాజెక్ట్ గ్రామాన్ని సందర్శించిన సబ్‌కలెక్టర్

**- భూముల రీ-సర్వే పగడ్బందీగా చేయాలని ఆదేశం**

**చెట్నహళ్ళి(మంత్రాలయం), ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం భూముల రీ-సర్వే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ఎంపిక చేసిన పైలెట్ ప్రాజెక్ట్ గ్రామమైన చెట్నహళ్ళి గ్రామాన్ని సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్ శనివారం సందర్శించారు. అధికారులు రీ-సర్వే చేస్తున్న భూముల వద్దకువెళ్ళి వివరాలు తెలుసుకున్నారు. భూముల రీ-సర్వేను పగడ్బందీగా చేయాలని తహశిల్దార్ రవిని ఆదేశించారు. రీ-సర్వే చేసిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తమకు తెలియజేయాలని కోరారు. అంతకుముందు శ్రీమఠం పీఠాధిపతితో జాతీయ రహదారి బైపాస్ రోడ్డు నిర్మాణంపై చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ అశోక్, విఆర్‌ఓ భీమయ్య ఆయా గ్రామాల విఆర్‌ఓలు, గ్రామ సర్వేయర్‌లు పాల్గొన్నారు.



## ఈ రోడ్లు ఇంతే.. ఆదమరిచి ప్రయాణిస్తే ప్రాణాలు హరీ..!

- గుంతలమయంగా మారిన రోడ్లు
- ఏళ్లు గడుస్తున్నా రోడ్లు వేయని వైనం
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు





**హాలహర్వి, ఫిబ్రవరి22, ప్రభాతవార్త;**
అసలే గుంతలమయమైన రహదారులు. ఆపై భారీ వర్షాల నేపథ్యంలో రహదారులు దారుణంగా మారాయి. అడుగుకో గుంత... వాటిపై వెళ్తే నడుములు విరుగుతాయి. రాళ్లు తేలిన రహదారులు. ఏ మాత్రం ఆదమరిచినా ప్రమాదానికి గురై ఆసుపత్రి పాలు కావాల్సిందే. ఈ రహదారుల్లో ప్రయాణంతో ఒళ్లు హూనమవుతుందని వాపోతున్న ప్రజలు. ఏళ్లు గడుస్తున్నా అధ్వానంగా మారిన రహదారులకు మరమ్మతులు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు.... ఇది హాలహర్వి మండలంలోని గ్రామీణ ప్రాంతాల రోడ్ల దుస్థితి. రోడ్లపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదు. వివరాల్లోకి వెళితే..... మండలంలోని చింతకుంట నుంచి కొక్కరచేడు, బేవినహాల్, సాకిబండ గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారులు పూర్తి స్థాయిలో అధ్వానంగా మారాయి. ఆ రోడ్లపై ప్రయాణం చేయాలంటే నరకం కనిపిస్తుంది. అడుగడుగునా మోకాలు లోతు గుంతలు ఏర్పడ్డాయి. ఆదమరిచి ఈ రోడ్లపై ప్రయాణం చేస్తే ప్రాణాలు గాలిలో కలిసిపోవాల్సిందే. రోడ్లు ఛిద్రమై పదేళ్లు గడుస్తున్నా ప్రజాప్రతినిధులు గానీ, అధికారులు గానీ పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. వర్షాకాలంలో ఆ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతాయి. రోడ్లు ఇలా అధ్వానంగా ఉండడంతో ఆ గ్రామాలకు అత్యవసర సమయంలో 108 వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. నిట్రవట్టి గ్రామం నుంచి విరుపాపురంకు వెళ్లే రోడ్డు, గూళ్యం నుంచి సిద్ధాపురం, బల్లూరు గ్రామాలకు వెళ్లే రోడ్లు పరిస్థితి కూడా ఇలానే ఉంది. ఇప్పటికైనా సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్ల నిర్మాణాలకు చర్యలు చేపట్టాలని గ్రామీణ ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

# సొమ్ము విద్యార్థులది.. సోకు విద్యాసంస్థలది..!

**ఆలూరు రూరల్, ప్రభాతవార్త:**

- వార్షికోత్సవాల పేరుతో చిల్లర చేష్టలు
- గాడి తప్పుతున్న ప్రైవేట్ విద్యా సంస్థలు
- విద్యార్థులే వారికి ప్రధాన వనరు
- వార్షికోత్సవం వేడుకలు అట్టహాసం నిర్వహిస్తామని గొప్పలు చెప్పకుంటూ ప్రచారం
- సొమ్ము మాత్రం విద్యార్థుల నుంచి ముక్కుపిండి వసూళ్లు..!




ఆలూరు మండలంలో కార్పొరేట్ స్థాయిలో విద్యా వ్యవస్థ మాదే నంటూ మండలాల్లో గల్లీ గల్లీకి ఒక స్కూల్ ఉన్నాయంటూ వేలాది మంది విద్యార్థులను మభ్య పెట్టి విద్యా సంస్థల్లో చేరాలంటూ గొప్పలు చెప్పకునే కొన్ని ప్రైవేట్ విద్యా సంస్థల నిర్వాహకులు వారి సొంత డబ్బుతో విద్యార్థుల నుంచి వసూళ్లు చేసిన ఫీజుల నుంచి వారికోత్సవ వేడుకలు నిర్వహించకుండా టెన్త్ క్లాస్ ఫేర్‌వల్ పోగ్రామ్‌కు మరియు విద్యా సంస్థను స్థాపించిన రోజు అని అలాగే విహార యాత్రలని వాటిని అడ్డుపెట్టుకుని ప్రైమరీ స్కూల్ నుండి అప్పరి ప్రైమరీ స్కూల్ వరకు విద్యార్థుల నుండి రూ.500ల నుండి రూ.1000ల దాకా విద్యా సంస్థలు వసూళ్లు చేస్తున్నారని అలాగే ఒక్కొక్క విద్యార్థి నుంచి భోజనాలు, స్నాక్స్ పేరుతో భారీగా డబ్బులు పేరు పేరునా వసూళ్లు చేస్తున్నారని గత అనేక సంవత్సరాలు ఈ చిల్లర చేష్టలకు తెర లేపుతున్నారు. అలాగే సభలు, సమావేశాల్లో తమ విద్యా సంస్థ గొప్ప అని మీటింగ్‌లల్లో అలాగే అవకాశం దొరికినప్పడెల్లా తమ విద్యా సంస్థల విలువలకు, విశ్వసనీయతకు కట్టుబడి ఉంటుందని ప్రసంగాలు దంచి కొడుతున్నారు. విద్యార్థులను ఉత్పత్తి కేంద్రాలుగా పిండి పిప్పి చేసి వారిని అడ్డుపెటు ్టకుని దండుకుంటున్నారని కొంత మంది తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వీరికి కనీసం విలువల గురించి, విశ్వసనీయత గురించి మాట్లాడే అర్హతలేదని విద్యార్థుల తల్లి దండ్రులు వాపోతున్నారు. ఫీజులు కట్టడానికి నానా తంటాలు పడుతుంటే వార్షి కోత్సవ వేడుకలకు అదనంగా ఒక రోజు భాగోతానికి ఒక్కొక్క విద్యార్థి నుంచి వెయ్యి రూపాయల నుండి పైచిలుకు అదనపు భారం పడుతుంటే ఆయా విదా ్య సంస్థలకు ఉన్న విశ్వసనీయత ఏమిటో అర్థం చేసుకోవచ్చు. నలువైపులా విద్యా సంస్థలు ఏర్పాటుచేసుకుని శ్రీ చైతన్య వీధి వీధికి పామ్‌లేట్లతో పాటు ఉపాధ్యాయులతో ప్రచారం చేయిస్తూ ఆ విద్యా సంస్థకు ఇప్పటి వరకు ఎలాంటి అనుమతి లేకపోయినా గొప్పలు చెప్పుకుంటూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయితే దీనికి తోడు.. విద్యార్థుల తల్లిదండ్రులతో వార్షికోత్సవ పోగ్రామ్..


• వివరాలు 2లో


## కాణిపాక దేవస్థానం వారిచే.. పట్టువస్త్రాల సమర్పణ

**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి22, ప్రభాతవార్త**
మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకోని శ్రీవరసిద్ది వినాయకస్వామి దేవస్థానం కాణిపాకం వారిచే శనివారంనాడు ఉదయం స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు. ఆ దేవస్థానం ఈఓ కె.పెంచలకిషోర్ ఈ పట్టువస్త్రాలను ఇవ్వడం జరిగింది. ఈ సమర్పణ కార్యక్రమంలో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద సంప్రాదాయాన్ని అనుసరించి దేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాస రావు, దేవస్థానం అధికారులు, అర్చకసా ్వములు, వేదపండితులు, శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం అధికారులకు స్వాగతం పలికారు. తరువాత ఆలయ రాజగోపురం వద్ద పట్టు వస్త్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. అనంతరం మేళాతాళాలతో సంప్రదాయ బద్దంగా స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించబడ్డాయి. ఈ కార ్యక్రమంలో కాణిపాకదేవస్థాన స్థానాచార్యులు ఫణికుమారశర్మ, అర్చస్వాములు గణేశ్‌గురుకుల్, వేదపండింతులు అబిరామ, అన్న పూర్ణయ్య, పర్యవేక్షకులు కె.కోదండపాణి, పలువురు సిబ్బంది పాల్గోన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాలలో స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. బ్రహ్మోత ్సవాలలో శ్రీస్వామిఅమ్మ వార్లను దర్శించుకోవడం వలన ఎంతో ఆధా ్యత్మికానుభూతి కలిగింద న్నారు. కాణిపాక దేవస్థానం తరుపున శివరాత్రి బ్రహ్మోత్సవాలలో అనవాయితీగా పట్టువస్త్రాలను సమర్పించడం జరుగుతోందన్నారు.



# వేసవిలో.. త్రాగునీటి సమస్య రాకూడదు

**: ఎంపీపీ దేగులపాడు జూటూరు హేమలత**

**చిప్పగిరి, ఫిబ్రవరి, 22, ప్రభాతవార్త :** వేసవి ప్రారంభమైంది గ్రామాలలో త్రాగునీటి సమస్య ఎక్కడ రాకుండా ముందస్తు చర్యలు అధికారులు తీసుకో వాలని ఎంపీపీ దేగులపాడు జూటూరు హేమలత పేర్కొన్నారు. శనివారం చిప్పగిరి మండల పరిషత్ కార్యాలయ సమావేశంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ జూటూరు హేమలత అధ్యక్షతన ఎంపీడీవో అల్లా బకాస్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు ఆయా గ్రామాల సర్పంచులు, ఆయా గ్రామాల ఎంపీటీసీలు హాజరై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గుంటూరు హేమలత మాట్లాడుతూ వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా సంబంధిత ఆర్డబ్ల్యూఎఫ్ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీటి విషయంలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. అలాగే వైద్య అధికారులు గ్రామాల్లో పర్యటించి ప్రజలు వడదెబ్బకు గురికాకుండా, తగు జాగ్రత్తలు సూచనలు తెలియజేయాలని అన్నారు. కొత్త కొత్త వైరస్ వ్యాధులు ప్రబలుతున్నాయని వాటి నివారణకు ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి వాటి బారిన పడకుండా ఉండేందుకు వైద్యాధికారులు గ్రామాల్లో పర్యటించి అప్రమత్తం చేయాలన్నారు. ఒకవేళ వ్యాధి బారిన పడిన వారిని ఎలా నయం చేయాలో తెలియజేయాలన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని అలాగే కూలీలు పనిచేసే చోట సౌకర్యాలు కల్పించాలని తెలియజేశారు. అదేవిధంగా కూలీలు లేబర్ కార్డు నమోదు చేసుకుని కేంద్ర ప్రభుత్వం ఇచ్చే అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. అనంతరం వెలుగు, వ్యవ సాయం, ఐసిడిఎఫ్, ఆర్డబ్ల్యూఎస్, తదితర శాఖల అధికారులు అజెండాలు వారిగా అంశాలను గురించి తెలియజేశారు. బిల్డోన చిప్పగిరి సర్పంచులు కరివేముల సావిత్రి, దాసరి గోవిందరాజులు, మాట్లాడుతూ, గ్రామంలో కరెంటు స్తంభా లు, వైర్లు లేక ఇబ్బందులు



పడుతున్నారని వెంటనే ట్రాన్స్కో అధికారులు సమస్యను పరిష్కారం చేయాలని సభలో ట్రాన్స్కో ఏఈ జమ్మనను నిలదీశారు. దీంతో ఎంపీడీవో అల్లా బకాష్ కలగజేసుకొని విద్యుత్ స్తంభా లు అవసరం ఉన్నచోట వెంటనే ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మల్లికార్జున రెడ్డి, వెలుగు ఎపిఎం నాగర్జున, ఏ పీ ఓ జుబేర్ అహ్మద్, ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రసూన, వ్యవసాయ అధికారి జయలక్ష్మి, హౌసింగ్ ఏఈ భవ్య, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శు, తదితరులు పాల్గొన్నారు.

## సొమ్ము విద్యార్థులది సోకు విద్యా సంస్థలది

(మొదటి పేజీ తరువాయి ) :

నిర్వహిస్తామని ఈ కార్యక్రమానికి మీరు హాజరుకావాలని తల్లిదండ్రులను ఆహ్వానించడంతో ఈవిద్యాసంస్థకు ఎలాంటి పర్మిషన్ లేదని తెలుసుకోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఈ వేడుకల్లో పాల్గొనలేమని మొహమాటంలేకుండా నిర్వాహకులకు స్పష్టం చేస్తున్నారు.

**ప్రచారం కోసం ధుంధాం వేడుకలు :** ఆలూరులో విద్యా సంస్థలు ప్రచారం కోసం పెద్దఎత్తున వార్షికోత్స వ వేడుకలను నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించి ఉన్నతాధికారులను, వివిధ రంగాల్లో ఉన్న ప్రముఖులను ఆహ్వానిస్తూ అట్టహాసంగా వేడుకలను చేపడుతున్నారు. వీటికయ్యే ఖర్చు మొత్తం కూడా విద్యార్థుల నుంచే వసూళ్లు చేసి అనాపైసా కూడా ఆయా విద్యాసంస్థల జేబుల్లో నుంచి తీసి ఖర్చు చేయరు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ విష సంస్కృతికి బీజం వేస్తున్నారు. ఈ సంవత్సరం కూడా అదే తరహా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సొమ్ము విద్యార్థులది సొక్కు విద్యా సంస్థలది అన్న మాదిరిగా తయారైంది. బయట ప్రచారానికి మాత్రం తమ సొంత డబ్బు ఖర్చు పెట్టినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారు. అయితే ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు అక్రమ ఫీజు వసూళ్లకు పాల్పడుతున్న ఏడాదికి భవనాల మీద భవనాలు నిర్మించుకుంటున్న విద్యా సంస్థల పై అలాగే అక్రమ ఫీజులు వసూళ్లకు పాల్పడుతున్న చిల్లర చేష్టలకు తెరలేపే విద్యా సంస్థల పై సంబంధిత అధికారుల పై చర్యలు తీసుకోవాలని అలాగే సమాజంలో డబ్బు కంటే వ్యక్తిత్వానికి విలువ ఉండేలా సమాజానికి లోబడుతూ ఉన్నవారికే తగిన గుర్తింపు ఉంటుందని ఈ విషయాన్ని గుర్తుంచుకుంటే పది కాలాలు నిలబడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ దందా పై ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కొంత మంది తల్లిదండ్రులు కోరుతున్నారు.

## అల్లీసాహెబ్ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి



**గోనెగండ్ల ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామంలో వెలసిన అల్లీసాహెబ్ స్వామిని శనివారం ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి దర్శించుకున్నారు. గంధం మహోత్సవం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించారు. కులమతాలకు అతీతంగా ప్రజలు ఊరుసు కార్యక్రమాన్ని భక్తి శ్రద్దలతో జరుపుకుంటారని ఆయన తెలిపారు. ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు. ఆయన వెంట హెచ్ కైరవాడి టీడీపీ నాయకులు తిమ్మారెడ్డి, రాజేష్, జయరామ్‌గౌడ్, పెద్దయ్య, టీడీపీ మండల నాయకులు నజీర్‌సాహెబ్, తిరుపతయ్య నాయుడు, అడ్వకేట్ చంద్రశేఖర్, రాంపురం రఫీక్, రమేష్‌నాయుడు కార్యకర్తలు పాల్గొన్నారు.

**ః మానసిక ఉల్లాసానికి క్రీడాలు ఎంతో అవసరం-ఃబీవీ**

క్రీడలు మానసికని, శారీరక వికాసానికి ఎంతో తోడ్పతాయని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. శనివారం హెచ్ కైరవాడి గ్రామంలో అల్లీపీరస్వామి ఉరుసు సందర్భంగా స్వర్గీయ బీవీ మోహన్‌రెడ్డి స్మారకార్థం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను గ్రామ టీడీపీ నాయకులు ఏర్పాటు చేశారు. గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా రూ.12016, రెండవ బహుమతిగా రూ.8016, మూడవ బహుమతిగా రూ.5016, నాల్గొబహుమతిగా రూ.3016 అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను శనివారం రాత్రి పొద్దు పోయక ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచియంచేసుకున్నారు. ఈ పోటీలకు జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి 20 జట్లు హాజరయ్యాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## అడవుల సంరక్షణ అందరి బాధ్యత



**బనగానపల్లె, ఫిబ్రవరి22, ప్రభాతవార్త:** అడవుల సంరక్షణ అందరి బాధ్యత అని వన్యప్రాణుల సంరక్షణ పై నంద్యాల జిల్లా అటవీశాఖ అధికారిణి నాగమనేశ్వరి, బనగానపల్లె ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రామకృష్ణ, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సుబ్బయ్య ఆదేశాల మేరకు బీట్ ఆఫీసర్ షేక్షావలి మండలంలోని మాదాసుపల్లె, జోలాపురం, క్రిష్ణగిరి, పాతపాడు గ్రామాల్లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బీట్ ఆఫీసర్ షేక్షావలి మాట్లాడుతూ మాదాసుపల్లె, జోలాపురం గ్రామంతోపాటు గ్రామాలు ఎర్ర కొండల పరిసర ప్రాంతాల్లో ఉన్నాయని తెలిపారు. ఈ కొండల్లో చెట్లు, జంతువులు క్రమేపీ అంతరించిపోతునాన్నయని వారు ఆందోలన వ్యక్తం చేశారు. మనం అడవులను కాపాడుకుంటే అవి మనల్ని కాపాడుతాయని తెలిపారు. చెట్లను నరకవద్దని వనాలను అభివృద్ధి చేయాలని అలాగే తమకు సహకరించాలని ఆయన కోరారు. అడవులను అభివృద్ధి చేస్తే అడవుల్లో వృక్షసంపద మనుగడ సాధిస్తాయని లేకుంటే జంతు సంపద అంతరించిపోతుందని తెలిపారు. విద్యార్థులు ప్రతిఒక్కరు చెట్ల ఆవశ్యకతను గుర్తించి అడవుల పరిరక్షణతోపాటు వారి పరిసరాల్లో చెట్లను పెంచాలని సూచించారు. చెట్లు ప్రగతికి మెట్లు అన్నారు. చెట్ల వలన వర్షాలు కురుస్తాయని తాగునీటి ఇబ్బందులు తీరుతాయని ఈ ప్రాంతంలో వర్షాలు సరిగ్గా కురవడంలేదని రైతులు కూడా వర్షాల కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తాగునీటి ఇబ్బందులను అధికారులు గుర్తు చేశారు. తమకు ఎర్రమల కొండ ప్రజలు సహకరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతోపాటు విద్యార్థులు, గ్రామస్తులు, అటవీశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుడు మృతికి మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సంతాపం



**బనగానపల్లె, ఫిబ్రవరి22, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని జోలాపురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు పాణ్యం బాబు సాహెబ్(బాబుల్)(66) గుండెపోటుతో శనివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గ్రామానికి చేరుకుని బాబు సాహెబ్ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కాటసాని రామిరెడ్డి వెంట కలాం, సాధుల రమణారెడ్డి, పాణ్యం ఉసేన్‌సా, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్యుమెంట్ రైటర్ వేముల రామకృష్ణయ్యను పరామర్శించిన బీసీ రాజారెడ్డి



**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి22, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని కొండపేట కాలనీకి చెందిన డాక్యుమెంట్ రైటర్ రామకృష్ణయ్యను బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి పరామర్శించారు. ఈ మేరకు రామకృష్ణయ్య మోకాలి ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి శనివారం ఉదయం రామకృష్ణయ్య నివాసానికి చేరుకుని ఆయనను పరామర్శించారు. అలాగే ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బీసీ రాజారెడ్డి వెంట వెల్‌కమ్ అల్తాఫ్, మదార్, వెంకటసుబ్బయ్య తదితరులు ఉన్నారు.

## అత్యంత పకడ్బందీగా భూ రీసర్వే పనులు

**- తహసీల్దార్ బాలఈశ్వర్‌రెడ్డి**

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి22, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని తహసీల్దార్ కారాృలయంలో శనివారం తహసీల్దార్ బాలఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న భూ రీ సర్వే పనులు అత్యంత పకడ్బందీగా చేపడుతున్నట్లు కల్వటాల గ్రామం భూ రీ సర్వే పనులకు పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైందని తెలిపారు. రైతుల సమక్షంలో అత్యంత జాగ్రత్తగా రీ సర్వే పనులు సర్వేయర్, సిబ్బంది మరియు రెవెనూ్య సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## గూడూరులో నెలకొన్న తాగు నీటి ఎద్దడిపై తక్షణమే చర్యలు చేపట్టండి

**గూడూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త ః** గూడూరు నగర పంచాయతీ పరిధిలోని ఆయా కాలనీలల్లో తలెత్తిన తాగు నీటి ఇబ్బందులపై తక్షణమే యుద్ధప్రాతిపదికనగా చర్యలు చేపట్టాలని నగర పంచాయతీ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ అస్లాంలు అధికారుల దృష్టికి తీసుకుపోయ్యారు. శుక్రవారం ఉదయం నగర పంచాయతీ పరిధిలోని 12 వ వార్డుల్లో పాలక వర్గంతో పాటు పంచాయతీ అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా అస్లాం అధికారులతో మాట్లాడుతూ గతంలో తాము ఇదే వార్డుల్లో ప్రజల దాహార్తికై బోరును ఏర్పాటు చేశామన్నారు. ఈ బోరు నుంచి పైపు లైన్ వేస్తే ప్రజలకు దాహార్తిని పరిష్కరించవచ్చని అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ విషయంపై స్పందించిన నగర పంచాయతీ ఏ.ఇ కృపాకర్ తక్షణమే పాలక వర్గం సూచనల మేరకు పనులను చేపట్టి తాగు నీటి ఇబ్బందులను తొలగిస్తామన్నారు. ఈ పర్యటనలో కౌన్సిలర్లు ఖలీల్ భాష, డ్రైవర్ మద్దిలేటిలు ఉన్నారు.

## పట్టణంలో మాజీ విద్యాశాఖ మంత్రి అబ్దుల్‌కలాం ఆజాద్ వర్ధంతి

**ఆత్మకూరు, ఫిబ్రవరి22, ప్రభాతవార్త:** స్వాతంత్ర సమరయోదులు భారత తొలి విద్యాశాఖ మంత్రి భారతరత్న మౌళాక అబ్దుల్‌కలాం ఆజాద్ వర్ధంతిని పట్టణంలోని కృషి పండ్లతోటల రైతు సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా రైతు సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు మోమిన్ మునీర్‌బాష, రైతు సేవా సంఘం అధ్యక్షుడు బైరాపురం రహంతుల్లా, కృషి పండ్లతోటల అధ్యక్షులు బైరాపురం మహెబుబ్‌బాషలు అబ్దుల్‌కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ భారతదేశానికి తొలి విద్యాశాఖ మంత్రిగా ఉండి విద్యా అభివృద్ధికి ఎంతో కృషి చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేసి ప్రభుత్వ పాఠశాలలను పెద్దఎత్తున్న అభివృద్ధి చేసిన చరిత్ర అబ్దుల్‌కలాం ఆజాద్‌కు దక్కిందన్నారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 22వతేదిన ఆయన వర్ధంతి వేడుకలు నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెజ్జం నబిసా, నాయబ్ సయ్యద్ సలావుద్దిన్, టైగర్‌బాబు, కవ్వఖాదర్, మోమిన్ యూసుప్, బాలంబాయ్ బాబు, షరీప్, శివ, ఏసు, రహ్మత్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

**కోడుమూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త ః** కోడుమూరు మండలం వర్కూరు గ్రామంలో శుక్రవారం మొక్కజొన్న పంటలను మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్ పరిశీలించారు. రబీ సీజన్ సందర్భంగా సాగు చేసిన పంటలపై ఆయన తీసుకోవాల్సిన సశ్య రక్షణ చర్యల గురించి వివరించారు. రబీలో పంటలకు సోకే చీడ పరుగుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెళుకువల గురించి సూచనలిచ్చారు. అనంతరం వర్కూరు గ్రామంలో రైతు సేవా కేంద్రంలో రైతులతో ప్రభుత్వం అందించే ప్రయోజనాల గురించి వివరించారు. ప్రభుత్వం అందించే విశిష్ట గుర్తింపు కార్డులను ప్రతి ఒక్క రైతు తీసుకోవాలని సూచించారు. ఈ కార్డుల్లో పొందుపర్చిన 11 అంశాల గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్డులను ఇప్పటికే మండలంలోని ఆయా గ్రామాలల్లోని రైతులకు 7వేల మందికి అందించామన్నారు. ఈ కార్డులు కావాల్సిన వారికి ఇంకా సమయమిచ్చామని ఇపృటికైన రైతులు గుర్తింపు కార్డులు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూములను తీసుకొని సాగు చేసుకునే రైతులకు కూడా విశిష్ట కార్డులు అందిస్తామన్నారు.

## కూటమి పాలనను ఎత్తిచూపడంతోనే వైఎస్ జగన్‌కు భద్రత కుదింపు

**- కేంద్ర బలగాలలతో రక్షణ కల్పించండి - జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి ఎం. ప్రభాకర్**

**కోడుమూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త ః** రాష్ట్రంలో తొమ్మిది నెలల కూటమి పాలన ఘోరంగా ఎత్తిపోయిందని, ఆ పాలన పనితీరును ప్రజల్లో ఎండగడితే ఓర్వలేక వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కల్పించే భద్రతలో కుట్రలు పన్ని కుదింపు చేయడం సిగ్గుచేటని జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి ఎం. ప్రభాకర్ ఆరోపించారు. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను తొంగలోకి తొక్కారని, అబద్ధపు మాటలతో గద్దెనిక్కిన కూటమి పాలనపై ప్రజల్లో తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వచ్చిందన్నారు. ఆ వ్యతిరేకతపై తమ నేత ప్రజలల్లోకి తీసుకువెళ్తే జగనన్నకు వచ్చే జనసందోహంకు కూటమి పార్టీలకు వనుకుపుట్టిందన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను గాలికొదిలేయడమే గాక రైతులు పండించిన మిరప పంటతో పాటు, టమోటా పంటలకు సరైన గిట్టుబాటు ధరలు కల్పించడంతో ఘోరంగా విఫలమైందన్నారు. ఈ విషయంపై రైతులు పడే ఇబ్బందులను గమనించి స్వయంగా తమ నేత నేరుగా రైతుల దగ్గరకు వేళ్తే వారి ఆక్రందనలను విని చలించి పోయ్యారని, వారి ఇబ్బందులను కదిలించడమే ధ్యేయంగా వైఎస్ జగన్ ఆందోళన బాటకు సిద్ధమయ్యారని చెప్పారు. ఇలా రాష్ట్రంలో అన్ని రంగాలల్లో కూటమి పాలన ఎత్తిపోయిందని, వారి పాలనను జనంలోకి వెళ్తున్న జగనన్నకు జనమంతా బ్రహ్మరథం పట్టుతున్నారని దీనిని చూసి ఓర్వలేక కూటమి ప్రభుత్వం పోలీసు భద్రతను తగ్గించి కుట్రలు పన్నుతోందన్నారు. మాజీ ముఖ్యమంత్రికే భద్రత కల్పించలేక పోతే ఇక సామాన్య ప్రజలకు ఏ మేరకు రక్షణ కల్పిస్తారని వాపోయ్యారు. కూటమి పాలనను విమర్శిస్తే వారిపై అక్రమ కేసులు పెట్టుతున్నారన్నారు. జన బలం ఉన్న తమ నేతకు తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి కేంద్ర పోలీసు బలగాలను పెంచాలని కోరారు.

## విలేకరి షాషావలిని పరామర్శించిన టంగుటూరి శీనయ్య బృందం

**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి22, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణానికి చెందిన విలేకరి షాషావలిని ప్రపంచ ఆరవ్యైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్యతోపాటు ఆయన బృందం పరామర్శించారు. ఇటీవలే షాషావలి తీవ్ర కడుపునొప్పితో బాధపడుతూ నంద్యాలలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న టంగుటూరి శీనయ్య బృందం శనివారం కొండపేటలోని షాషావలి నివాసం వద్దకు వెళ్లి పరామర్శించారు. అలాగే షాషావలి ఆరోగ్య క్షేమ సమాచారాన్ని తెలుసుకుని ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. షాషావలికి అన్ని విధాలుగా అండగా ఉంటామని టంగుటూరి శీనయ్య, మల్లారెడ్డి, సీనియర్ న్యాయవాది నాగేంద్రారెడ్డి, మీరాపురం బత్తుల భాస్కర్‌రెడ్డిలు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో టీచర్ నాగరాజు, యనకండ్ల ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## పశుగ్రాస పథకంను సద్వినియోగం చేసుకోండి

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి22, ప్రభాతవార్త:**

కొలిమిగుండ్ల మండల కేంద్రంలో శనివారం పశువైద్యాధికారి రమేష్‌బాబు మాట్లాడుతూ పాడి రైతుల కోసం ప్రభుత్వం అందిస్తున్న పశుగ్రాస పథకాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు. పశువుల మేత కోసం ఒక ఎకరా పొలంలో గడ్డి సాగు చేసుకోవడానికి ప్రభుత్వం ఏడాదికి రూ.33వేలు సబ్సిడీ కింద అందజేస్తుందని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు పశువైద్య సిబ్బందిన సంప్రదించి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పాడి రైతులకు సూచించారు.

## ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు చర్యలు..

**:తహశీల్దార్ రుద్రగౌడ్..**

**కోసిగి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :**

ప్రభుత్వ భూముల్లో పేదలు నివాసాలు ఏర్పాటు చేసుకుని ఉంటే అలాంటి ఇళ్ల క్రమబద్దీకరణకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తహశీల్దార్ రుద్రగౌడ్ తెలిపారు..శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అభ్యంతరాలు లేని ప్రభుత్వానికి చెందిన భూములలో ఇంటి నిర్మాణాలు చేపట్టిఉంటే అలాంటి ఇండ్లకు క్రమబద్దీకరణ చేయడం జరుగుతుందని, దీనికి సంబందించి ప్రభుత్వం కొత్త జీవోనెం.30ని విడుదల చేసిందన్నారు..ల్యాండ్ రెగ్యులర్‌జేషన్ పథకం 2025 కింద పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఆక్రమించుకున్న భూములను క్రమబద్దీకరణ చేసేందుకు ప్రభుత్వం చర్యలుచేపట్టిందన్నారు.. ఈ మేరకు కొత్త జీవో 30 ప్రకారం 2019 అక్టోబర్ 15 నాటికి అర్హతగా ప్రకటించిందన్నారు.. ఆ తేదీ కంటే ముందుగానేఆక్రమిత స్థలాల్లో నివాసం ఉంటేనే క్రమబద్దీకరణ చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు.. అయితే ఇందుకు సంబందించి నివాసితులకుసంవత్సరానికి రూ.1లక్ష,20వేలు లోపు ఆదాయం ఉండాలని, ముఖ్యంగా మెట్ట భూమి 10 ఎకరాలలోపు ఉండాలని తెలిపారు.. మాగాణి భూమి3 ఎకరాలలోపు ఉండి, కుటుంబంలో ఎవరైనా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగులుగా ఉండరాదన్నారు.. మరీ ముఖ్యంగా ఇంట్లో వాడేవిద్యుత్ నెలకు కనీసం 300 యూనిట్లు లోపు ఉండాలని, మహిళల పేరిటనే ఇంటిని క్రమబద్దీకరిస్తారని తెలిపారు.. కావున వీటన్నిటికి అర్హతఉన్న వారు తమ ఆధార్, రేషన్ కార్డులను జిరాక్స్ చేసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.. ఇంకా వివరాలను తెలుసుకోవాలనుకుంటే సచివాలయంలోరెవిన్యూ కార్యదర్శిని లేదా తహశీల్దార్ కార్యాలయంలో గానీ సంప్రదించగలరని తెలిపారు..

## రైల్వే ట్రాక్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి22, ప్రభాతవార్త;** ఆదోని-నగరూరు రైల్వే స్టేషన్‌ల మధ్య కి.మీ. నంబర్ 493/13-15 వద్ద అప్‌లైన్ పక్కన శనివారం ఓ గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం లభించిందని రైల్వే హెడ్ కానిస్టేబుల్ శివరామయ్య తెలిపారు. సదరు వ్యక్తి వయస్సు సుమారు 30 సంవత్సరాలుగా ఉంటుందని, అతని వద్ద పగిలిన మొబైల్ ఫోన్ ఉందన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. మృతుడు జీన్స్ ఫ్యాంట్, నీలంరంగు చొక్క ధరించి ఉన్నాడని, మృతుడి వివరాలు తెలిసిన వారు ఆసుపత్రికి రావాలన్నారు.

## మండల అధికారులపై మండిపడిన ఎం.పి.పి.

**పత్తికొండ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** మండల సర్వసభ్య సమావేశానికి మండల అధికారులు సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా రావడంపై మండల పరిషత్ అధ్యక్షుడు నారాయణదాస్ మండిపడ్డారు. శనివారం ఎం.పి.పి.అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ముందుగా అధికారులు తమశాఖల అభివద్ధి వివరాలు తెలిపారు. అనంతరం ఎం.పి.పి. మాట్లాడుతు పరిపాలన చేసే అధికారులే సమయం పాటించక పోతే ఇక పాలన ఎలా సాగుతుంది, ప్రజా సమస్యలు ఎలా పరిష్కారిస్తారని, ఇంత నిర్లక్ష్యం తగదని దీనిపై జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళుతానని ఆయన హెచ్చరించారు. అనంతరం గ్రామ సర్పంచులు, ఎం.పి.టి.సిలు తమ గ్రామాలలో నెలకొన్న సమస్యలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి స్వర్ణలత, తహసిల్దార్ రమేష్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆటపాటలతో కృత్యాదార విద్యాబోధన అందించాలి

**- అడిషనల్ సిడిపిఓ మంగావలి**

**పాములపాడు (రూరల్), ఫిబ్రవరి 22, ప్రభాతవార్తః** అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో కృత్యాదారణ విద్యాబోధన అందించాలని చిన్నారులకు సులభతరంగా అర్థమయ్యేలా ఆటపాటలతో విద్యాబోధన అందించాలని నందికోట్కూరు అడిషనల్ సిడిపిఓ మంగావలి అన్నారు. గత నాలుగురోజులుగా అంగన్‌వాడీ టీచర్లకు జరుగుతున్న జ్ఞానజ్యోతి శిక్షణా తరగతులను ఆమె పరిశీలించారు. శిక్షణలో టీచర్లు, శ్రద్ధతో శిక్షణ పొంది అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ విద్యను అందించాల్సి ఉంటుందన్నారు. ఈశిక్షణను టీచర్లు సద్వినియోగం చేసుకొని విధి నిర్వహణలో ముందుకు సాగాలని తెలిపారు. కోర్సు డైరెక్టర్ కృష్ణమూర్తి, కోర్సు ఇంచార్జ్ డి గోపాల్ పాల్గొన్నారు.

## బీసీ కార్పోరేషన్‌లో వికలాంగులకు కేటాయించాలి

**పత్తికొండ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** ప్రభుత్వం నిర్వహిస్తున్న బీసీ కార్పోరేషన్‌లో రుణాలు పొందేందుకు వికలాంగులకు కేటాయించాలని కోరుతు సిద్దార్థ వికలాంగుల సంఘం నాయకులు శ్రీనువాసులు కోరారు. శనివారం ఎం.పి.డి.ఓ. స్వర్ణలతను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు ఎంతో మంది వికలాంగులు వివిధ పనులలో రాణిస్తున్నారని బీసీ కార్పోరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని ఆయన తెలిపారు.

## అన్నదానం మహోన్నతమైన కార్యక్రమం



**నందికొట్కూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** అన్నిదానాలలో కన్న అన్నదాన కార్యక్రమం చాల మహోన్నతమైనదని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి తెలిపారు. శనివారం పట్టణం సమీపంలోని జమ్మిచెట్టు వద్ద వివిధ రాష్ట్రాల నుండి మహాశివరాత్రి పండుగను పురస్కారించుకొని స్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు కాలినడకన వెళ్ళే భక్తుల కోసం 15 ఏళ్ళుగా ఏర్పాటు చేస్తున్న అన్నదాన శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ ప్రారంభించి భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహాకుడు పాండు, కౌన్సిలర్లు చాంద్‌బాష, అబ్దుల్ రవూఫ్, లాలువరప్రసాద్, సురేంద్ర.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుల కుటుంబాన్ని ఆదుకుంటాం

**-మంత్రాలయం ఎంఎల్‌ఏ బాలనాగిరెడ్డి**

**మంత్రాలయం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గంలోని పాత్రికేయల కుటుంబాలను ఆదుకోవడంతో పాటు అండగా ఉంటామని మంత్రాలయం ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు. శనివారం ప్రజాశక్తి పాత్రికేయుడి సతీమణి ఇందిర ఇటీవల మేజర్ ఆపరేషన్ చేయించుకున్నారు. సమాచారం తెలుసుకున్న ఎంఎల్‌ఏ వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని తెలియజేశారు. ఏ సమస్య వచ్చినా తమదృష్టికి తెలియజేయాలన్నారు. మీకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు భీంరెడ్డి, దశరథరెడ్డి, సర్పంచ్ భీమయ్య, ఉపసర్పంచ్ పరమేష్, వడ్డే నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మేలైన రకంగా టీబీజీ-141 గుర్తింపు

**-ఏవో పవన్ కుమార్**

**వెలుగోడు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్తః** వెలుగోడు మండలం మాధవరం గ్రామంలో రైతులు సాగుచేసిన టీబీజీ-141 టీబీజీ-104 9చెక్) విబిఎన్-8 మినుము మినీ కిట్ల క్షేత్రాన్నిమండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ మరియు నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ చైతన్య పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ టీబీజీ 141 మినుము రకం పెద్ద ఆకులు, లావు గింజలతో కుడి 5-6 కాయలు, పల్లాకు తెగులు తగ్గుకునే రకం మరియు సగటు ఎకరాకు 9-10 క్వింటాళ్లు దిగుబడి అంచనా వేయడం జరిగింది. టీబీజీ 104, విబెన్-8 రకాలతో పోల్చితే టీబీజీ141 మేలైన రకంగా ఉందని తెలిపారు. విబిఎన్-8 పంటలో ఆశించిన పల్లాకు తెగులు యొక్క నమూనాలను పరీక్షా నిమిత్తం వారు సేకరించారు. కార్యక్రమంలో ఏవో పాటు తెగుళ్ళ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ చైతన్య టెక్నికల్ అసిస్టెంట్ సుధీర్ కుమార్, వ్యవసాయ విస్తరణ సిబ్బంది అంజిత్ కుమార్‌రెడ్డి, నాగలింగం పలువురు రైతులు పాల్గొన్నారు.

## మద్యం బాటిళ్లు స్వాధీనం - సీఐ రమేష్‌బాబు

కొలిమిగుండ్ల, ఫిబ్రవరి22, ప్రభాతవార్త: కొలిమిగుండ్ల మండల పరిధిలోని రాఘవరాజుపల్లె గ్రామానికి చెందిన బాక రామమూర్తి అనే వ్యక్తి రాఘవరాజుపల్లె వెలుపల ఉన్న కొత్త పాలిష్ ఫ్యాక్టరీల వద్ద అక్రమంగా 16 బెంగుళ్లూ విస్కీ క్వార్టర్ బాటిళ్లను అమ్ముతుండగా అతన్ని పట్టుకుని కేసు నమోదుచేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

## పెద్దమొత్తంలో కర్ణాటక మద్యం స్వాధీనం

**-30 బాక్సులు,ఓ వాహనం అదుపులోకి -ముగ్గురిపై కేసు నమోదు**

**మాధవరం(మంత్రాలయం), ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద పెద్దమొత్తంలో కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ ఎసూపరిండెంట్ రామకృష్ణారెడ్డి శనివారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు కర్ణాటకలోని రాయచూరు పట్టణానికి చెందిన ఈడిగ వెంకటేశ్వర్లు, రాజోలి గ్రామానికి చెందిన తిమ్మయ్య, దేవనకొండకు చెందిన నాగయ్యగౌడ్ అనే ముగ్గురు వ్యక్తులు కారులో మద్యం తరలిఎస్తుపన్నారనన్న రాబడిన సమాచారం మేరకు తమ సిబ్బందితో కలిసి పట్టుకున్నామన్నారు. వీరివద్దనుండి సుమారు రూ.1.15 లక్షలు విలువచేసే 30 బాక్సుల మద్యాన్ని స్వాధీనం చేసుకునాన్నమన్నారు. ఈ ముగ్గురి వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. వీరివెంట సిఐలు రాజేంద్ర, చంద్రశేఖర్‌నాయుడు తదితరులు ఉన్నారు.

## వైద్యులు సేవాభావం అలవర్చుకోవాలి

**-డాక్టర్ విఎస్‌ఆర్ ఆంజనేయులు -ఎంబిబిఎస్ పూర్తి అయిన విద్యార్థులకు పట్టాలు అందజేత**

**నంద్యాల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్తః** గ్రామీణ పరిసర ప్రాంతాల్లో వైద్యులు సేవాభావంతో అలవర్చకోని నిరపేద ప్రజలకు వైద్యసేవలు అందిచాలని ఫార్మర్ ప్రిన్సిపాల్ విఎస్‌ఆర్ ఆంజనేయులు పిలుపునిచ్చారు. శనివారం నంద్యాలలో శాంతిరాం మెడికల్ కళాశాల జనరల్ ఆసుపత్రి నందు 14వ గ్రాడ్యుయేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విఎస్‌ఆర్ ఆంజనేయులు, మెడికల్ కళాశాల చైర్మన్ మిద్దె శాంతిరాముడులు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి ఒక్క వైద్యుడు మానవసేవయే మాధవసేవ అనే నినాదంతో గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు వైద్యసేవలు అందించాలని కొనియాడారు. వైద్యవిద్యార్థులకు వైద్య విద్యలో ఎలా రాణించాలో అవగాహన కల్పించారు. అనంతరం ఎంబిబిఎస్ కోర్సు పూర్తిచేసుకున్న విద్యార్థులకు డాక్టర్ పట్టాలను అందజేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ మిద్దె శాంతిరాముడు, డా.మాధవీలత, కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మిద్దె రఘురాం, మెడికల్ సూపరింటెండెంట్ డా.మధుసూధన్‌రెడ్డి, డా.వసంత్ ఆర్ చౌహన్, డా.రవి బాబు తదితరులు పాల్గొన్నారు.

## పదోతరగతి పరీక్షలపై భయం వీడాలి

**- వెల్దుర్తి జడ్పీ హైస్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు మిఠాయిలు, పెన్నులు పంపిణీ..**



**వెల్దుర్తి, ఫిబ్రవరి22, ప్రభాతవార్త**

పదోతరగతి పరీక్షలపై భయం వీడాలని వెల్దుర్తి పూర్వపు విద్యార్థుల సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తిలోని జిల్లాపరిషత్ బాలుర, బాలికల ఉన్నతపాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు ఆయా పాఠశాలల్లో శనివారం వారు ప్రత్యేక తరగతులతో అవగాహన కల్పించారు. అనంతరం వారికి మిఠాయిలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ ఇందిర, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు రామనాయక్, చంద్రావతి, సేవాసంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆగస్టీన్, వెంకటేశ్వరరెడ్డి, మాజీ అధ్యక్ష, కార్యదర్శులె వావిలాల క్రిష్ణమూర్తి, రవిశంకర్, ఉపాధ్యాయులు బ్రహ్మయ్య, పూర్వపు విద్యార్థుల సేవాసంఘం సభ్యులు ఖాజాబేగ్, ఆరాఫత్, జనార్ధన్, ఓమేంద్ర, అల్లబకాష్, షేక్షావలి, లక్ష్మణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల మల్లన్న నడక భక్తులకు మజ్జిగ పంపిణీ






**శ్రీశైలంప్రాజెక్టు, ఫిబ్రవరి22, ప్రభాతవార్త**

నమశివాయ, నమశివాయ, ఓంనమ:శివయా, ఓంనమ :శివయా అంటూ మల్లన్న భక్తులు తండోపా తండాలుగా మల్లన్న చెంతకు చేరుకుంటున్నారు. నల్లమల్ల నడకదారులన్ని కాలినడకన శ్రీశైల మల్లయ్యను స్మరించుకుంటూ పరుగుపరుగున వస్తున్నారు. వెంకటాపురం నుండి మొదలుకోని అటవిమార్గనా కైలాసదా ్వరం వద్దకు చేరుకుంటున్నారు. మల్లన్న భక్తులకు సేవలందించేందుకు ఎంతోమంది దాతలు స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సుండిపెంటకు చెందిన కొందరు దాతల సహకారంతో, శ్రీశైల మల్లన్నపై భక్తిభావంతో స్వచ్ఛందంగా సుండిపెంట స్నేహ బృందం మజ్జిగను కైలాసదా ్వరం నడకదారిలో వచ్చే భక్తులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ పంపిణీ కార ్యక్రమంలో టియుసిఐ ఉమ్మడి జిల్లాల నాయకుడు వై. అశీర్వదం, అఖండభూమి విలేఖరి గాలిమల్లారెడ్డి, మాదిగ జర్నలిస్టు ఫోరం రాయలసీమ ఆధ్యక్షులు డి. అచ్చయ్య, సూర్య విలేకరి విజయ్, రెడ్‌క్రాస్ సోసైటి చైర్మన్ నాగశేషు, హెచ్ఆరవైనాలుగు యూనియన్ ప్రధాన కార్యదర్శి బి. లక్ష్మయ్య, జలవనరులశాఖ ఉద్యోగి అంకయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మండుటేండలో మల్లన్న చెంతకు తరలివచ్చే భక్తులకు తమ వంతు సహకారం, సేవాభావంతో అందించడం ఎంతో సంతోషకరంగా ఉందని అన్నారు.

## ప్రపంచ ఆరోగ్యసంస్థ సేవలకు పూర్తి సహకారం

**- నంద్యాల ఎంపి డా. బైరెడ్డిశబరి**



**నంద్యాల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త ప్రతినిధి**

ఎపి, దేశవ్యాప్తంగా ఇమ్యూనేజేషన్, డిసిజి సర్వేలెన్స్‌లో ప్రపంచ ఆరోగ్యసంస్థ చేపట్టే కార్యక్రమాలు విస్తరించాలని, కేంద్రప్రభుత్వం ఈ సంస్థకు పూర్తి సహకారం అందిస్తున్నదని నంద్యాల పార్లమెంటు సభ్యురాలు, లోకసభ టిడిపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డా. బైరెడ్డిశబరి అన్నారు. శనివారం నంద్యాల బొమ్మలసత్రంలోని ఎంపి కార్యాలయంలో ప్రపంచ ఆరోగ్యసంస్థ అధికారుల బృందం ఎంపిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా బైరెడ్డిశబరి మాట్లాడుతూ గ్రామాలకు, అడవుల్లోని చెంచు బిడ్డలకు ఆరోగ్యసంస్థ సేవలు విస్తరించాలన్నారు. రాష్ట్ర, కేంద్రప్రభుత్వాల సహకారం ఈ సేవలకు ఉంటుందని, తన సహకారం సంపూర్ణంగా ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ప్రపంచ ఆరోగ్యసంస్థ ఎన్‌పిఎస్ఎస్ ఎస్ఆర్‌టిఎల్ డా. సందీప్‌పాటిల్, గుంటూరు ఎస్ఎంఓ డా. భవానీ, కర్నూలు ఎస్ఎంఓ డా. వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా జనసేన



**ఆదోని ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** జనసేన కార్యకర్తలకు జనసేన పార్టీ అండగా నిలుస్తుందని జనసేన పార్టీ ఇంచార్జ్ మల్లప్ప అన్నారు ఆదోని మండలం కడితోట గ్రామంలో క్రియాశీలక కార్యకర్త నిన్నటి రోజున పనిచేస్తూ పనిలో ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది. జనసేన ఇంచార్జ్ మల్లప్ప ఆదేశాల మేరకు ఆ కుటుంబానికి అండగా నిలుస్తూ ఈరోజు కుటుంబ ఖర్చులు నిమిత్తం ..10111 రూపాయలు ఇవ్వటం జరిగింది. జనసేన పార్టీ మండల అధ్యక్షులు యం. తాహేర్ వలి జనసేన నాయకులు నరకన్న, శాంతా, జయరాజు మాట్లాడుతూ ఇవ్వడంతో పాటు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం ద్వారా ఐదు లక్షల రూపాయలు పార్టీ నుండి అందిస్తామని చెప్పడం జరిగింది. కుటుంబానికి ఎలాంటి ఇబ్బంది వచ్చినా జనసేన పార్టీ అండగా నిలుస్తుందని కుటుంబానికి భరోసా ఇవ్వడం జరిగింది. జనసేన క్రియాశీలక సభ్యత్వం చేసుకున్న మా జనసేన పార్టీ కార్యకర్త ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబానికి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నుండి 5 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. ఇక్కడ జరిగిన పూర్తి సమాచారం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపించడం జరిగింది మా పార్టీ కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది కలిగిన జనసేన పార్టీ అండగా నిలుస్తుందని మీ కుటుంబానికి భరోసాని ఇవ్వడం జరిగింది. క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి పార్టీ అండగా నిలుస్తుందని తెలియజేశారు. రాము, ఖాదర్, హుసేన్, సిద్దయ్య, వీరేష్, వలి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సర్వం సిద్ధం

నందికొట్కూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త: ఇంటర్మీడియెట్ పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వ జూరియర్ కళాశాలలో సర్వం సిద్ధం చేసినట్లుగా కళాశాల ప్రిన్సిపల్ షేక్‌షావలి తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు 2025 మార్చి1వ తేదీ నుండి జరిగే పరీక్షలకు మొత్తం 12 రూములు ఏర్పాటు చేశామని ఇందులో సిసి కెమరాలు, మంచినీటి వసతి, లైట్లు, తగినన్ని బెంచీలు, టాయిలెట్స్, పరీక్షలలో పాల్గొనే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు.

## మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు

**- మండల విద్యాధికారి సువర్ణ సునియం**



**పెద్దకడుబూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తే వంట ఏజెన్సీలపై చర్యలు తప్పవని మండల విద్యాధికారి సువర్ణ సునియం హెచ్చరించారు. శనివారం మండల కేంద్రమైన పెద్దకడుబూరు జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆమె పరిశీలించారు. అక్కడ అమలవుతున్న మధ్యాహ్న భోజన మెనూ వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపించరాదని ప్రభుత్వం ఏర్పాటు చేసినమెనూ పట్టిక ప్రకారం ఏరోజుకారోజు వంటలు చేయాలని గుడ్లు, చిక్కీ, రాగి జావ తదితర పౌష్టికాహారాలు తప్పనిసరిగా విద్యార్థులకు అందించాలన్నారు. మరీ ముఖ ్యంగా వంటశాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఏజెన్సీలకు సూచించారు. అనంతరం పిల్లల హాజరు పట్టికను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న విద్యా ప్రమాణాల గురించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. విద్యార్థులకు తప్పనిసరిగా 75శాతం హాజరు ఉండేలా చూడాలని ఎక్కువ అప్‌సెంట్ అయ్యే విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి బడికి రప్పించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు తెలిపారు. వేసవికాలం వస్తున్నందున విద్యార్థులకు నీటి సమస్య లేకుండ చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.5లక్షల నిధులతో క్రీడామైదానాలు ఏర్పాటు

**రుద్రవరం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**



మండలకేంద్రమైన రుద్రవరంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో రూ.5 లక్షల ప్రధానమంత్రి పుల్‌రైజింగ్ ఇండియా నిధులతో నాలుగు క్రీడామైదానాలను ఏర్పాటుచేస్తున్నట్లు పాఠశాల ప్రదానోపాధ్యాయులు సుబ్బరాయుడు తెలిపారు. శనివారం పాఠశాల ఆవరణంలో జరుగుతున్న క్రీడామైదానాల పనులను ప్రధానోపాధ్యాయుడు, పలువురు ఉపాధ్యాయులు పరిశీలిం చారు. ఈ సందర్భంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం పాఠశాల ఆవరణంలో నాలుగు క్రీడామైదానాలు ఏర్పాటు చేసుకునేందుకు నిధులు మంజూరుచేసిందన్నారు. ఈ నిధులతో వాలీబాల్, కబడ్డీ, జంప్‌త్రో, హ్యాండ్‌బాల్, క్రీడాపోటీలను నిర్వహించేందుకు పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. ఈ క్రీడా పోర్టులు పూర్తి అయితే విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించేందుకు అవకాశం కలుగుతుందని ఆయన తెలిపారు.

## విశ్వహిందూ పరిషత్‌లో బాధ్యతగల ప్రతి కార్యకర్తకు శిక్షణ అవసరం

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 22, ప్రభాతవార్తః**

విశ్వహిందూ పరిషత్‌లో బాధ్యతగల ప్రతి కార్యకర్తకు శిక్షణ అవసరమని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి అన్నారు. శనివారం విశ్వహిందూ పరిషత్ రెండు రోజుల శిక్షణ తరగతులను జ్యోతి ప్రజ్వన చేసి ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ శిక్షణ అనంతరం బాధ్యతలు తీసుకుంటున్న కార్యకర్తలందరికి సంస్థ యొక్క విధి విధానాలు, లక్ష్యాలు హిందూ సమాజం కోసం సంస్థ చేసే కార్యకలాపాల అవగాహన కోసం సంస్థను గ్రామ గ్రామాన విస్తరించడం కోసం ప్రతిజిల్లా ప్రఖండ బస్తీ గ్రామస్తాయి కార్యకర్తలకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమిశెట్టి వెంకటరామయ్య, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాళిగి వ్యాసరాజ్, రాష్ట్ర సహకార్యదర్శి యుస్ ప్రాణేష్, అనంత విశ్వప్రసాద్, జిల్లా అధ్యక్షులు టిసి మద్దిలేటి, జిల్లా కార్యదర్శి మాళిగి భానుప్రకాష్, గుదూరు గిరిబాబు, ఈపూరి నాగరాజు, అయోధ్య శ్రీనివాసరెడ్డి, ఈపూరి లక్ష్మీ, మాళిగి పావని తదితరులు పాల్గ్గొన్నారు.

## ఉపాధిలో... అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవు

**: పద్మావతి అడిషనల్ పీడీ.. తనిఖీలో రూ.75,971 రికవరీ, రూ.40,000**



**హొళగుంద ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** ఉపాధిహామీ పథకంలో ఎవరైనా కఠినమైన చర్యలు తప్పవని అడిషనల్ పీడీ పద్మావతి హెచ్చరించారు ఈ సందర్భంగా శనివారం ఏర్పాటుచేసిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి ఆమె పథకం సామాజిక తనిఖీ నిర్వహించారు సామాజిక తనిఖీల్లో పెనాల్టీ బహిర్గతం నెరణికి గ్రామంలో అత్యధికంగా రూ.38,237/ రికవరీ, లింగదహళ్ళిలో రూ.20,426/ రికవరి అధికారులు చేపట్టారు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై 17వవిడత సామాజిక తనిఖీ ప్రజా వేదికను కార్యక్రమానికి ఏపిడి పద్మావతి, డీవీఓ లోకేశ్వర్, ఎంపీడీవో విజయ లలితలు ముఖ్య అతిథులుగా వ్యవహరించారు. 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు మండలంలోని 17 గ్రామాల్లో చేపట్టిన వివిధ పనులపై నివేదికలను చదివి వినిపించారు. మండలంలో మొత్తం రూ.11 కోట్ల 64 లక్షల 70వేల 460 రూపాయల ఖర్చు చేశారని అధికారులు తెలిపారు. ఈ పనులపై తనిఖీ నిర్వహించగా ఉపాధి హామీ సిబ్బంది పని ప్రదేశంలో కూలీల మస్టర్లపై సంబంధిత అధికారులు రోల్ కాల్ చేయకపోవడం, కొలతల్లో తేడాలు, మస్టర్ల హాజరు గణన లెక్కింపులో తప్పిదాలు, పని ప్రదేశం తేడాలు వంటి తప్పిదాలపై మండలంలోని 17 గ్రామాలకు గాను రూ.75,971/ రికవరీ, మరియు పెనాల్టీగా రూ.40,000/ ఆదేశించినట్లు అధికారులు తెలిపారు. ఇందులో భాగంగానే నెరణికి గ్రామంలో అధికంగా రూ.38,237/ ,2వస్థానం లింగదహళ్ళిలో రూ.20,426/, రికవరీ లో తేలినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ భక్తవత్సల్యం, ఎస్ఆర్పి భాస్కర్, ఏఈ సోమప్ప, పలు గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్ లు, సామాజిక తనిఖీ బృందం, సభ్యులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## సివిల్ సప్లయి హమాలీలను నాల్గవతరగతి ఉద్యోగులుగా గుర్తించాలి



**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్తః** సివిల్ సప్లయి హమాలీలను నాల్గవతరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, హమాలీల కూలీరెట్లు రూ.25 నుండి రూ.28లకు పెంపు జనవరి 2024 నుండి పెరిగిన కూలీ రెట్ల ఏరియర్స్‌చెలి ంపుకు సంబంధించి జీవో జారీచేయాలని సివిల్ సప్లయి హమాలీస్ యూనియన్ (సిఐటియు) అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా హమాలీ యూనియన్ నాయకులు మాట్లాడుతూ పెరిగిన కూలీ రేట్లను 2024 జనవరి 1 నుండి అమలుచేసి సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మార్చి 1న తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధరా , మార్చి 7న విజయవాడ ఎండి ఆఫీస్ వద్ద ధర్నా, మార్చి 20న నుండి సమ్మె నిర్వహించాలని సంఘం రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించిందన్నారు.

## ఆదర్శపాఠశాలలో 6వతరగతిలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**రుద్రవరం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** రుద్రవరం ఆదర్శపాఠశాలలో 6వతరగతిలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సంగెపునాగేశ్వరరావు శనివారం తెలిపారు. ఆరవతరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఉచితంగా ఇంగ్లీషు మీడియంలో చదివేందుకు ఇది మంచి అవకాశమన్నారు. ప్రవేశం కొరకు ఏప్రిల్ 20న ఎంట్రన్స్ పరీక్ష ఉంటుందన్నారు. ఈనెల 25 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. బిసిలు రూ.150, ఎస్‌సి, ఎస్‌టిలు రూ.75 రుసుము చెల్లించి నెట్‌సెంటర్లలో, స్మార్టుఫోన్‌లో ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. దరఖాస్తు చేసిన తర్వాత దరఖాస్తు ఫారంను ఆన్‌లైన్‌లో నుంచి తీసుకుని రుద్రవరం ఆదర్శపాఠశాలలో అందజేయాలన్నారు. వివరములకు ప్రిన్సిపాల్ 984215838సంప్రదించాలని ఆయన కోరుతున్నారు.

## జ్ఞానజ్యోతిపై అంగన్‌వాడీలకు అవగాహన

**రుద్రవరం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన రుద్రవరం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ జ్ఞానజ్యోతి కార్యక్రమంపై ఐసిడిఎస్ సూపర్‌వైజరు లక్ష్మీదేవి ఆధ్వర్యంలో అంగన్‌వాడీలకు అవగాహన కలి ్పంచారు. శనివారం మండలంలోని 59మంది అంగన్‌వాడీ టీచర్లతో ఆరురోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా నాలుగవరోజు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ట్రైనర్లు మధుశేఖర్, సుభాను, సలీంబాషలు మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లు అంగన్‌వాడీకేంద్రాల్లో పిల్లలకు పోషకాలతో కూడిన ఆహారం అందిస్తూ ఆటపాటలతో విద్యను నేర్పాలని సూచించారు. ఆవు పాలు ఇస్తుందని, కోడి గుడ్డు ఇస్తుందన్నారు. ఈరెండు కలిపే పిల్లలకు ఇచ్చేది అంగన్‌వాడీకేంద్రమని వారు తెలిపారు. నంద్యాల నుంచి వచ్చిన యోగా ట్రైనర్లు రవి, శ్రీనివాస్, అంగన్‌వాడీ అవగాహన కార్యక్రమములో అంగన్‌వాడీ టీచర్లతో పలు యోగాసనాలు వేసి చూపించి చేయించి వారిని ఆలరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు అదనంగా పనిదినాలు

**– ఎంపిడిఓ నాగరాజు – బసలదొడ్డిలో ఆకస్మికంగా ఉపాధి పనులు తనిఖీ**

**పెద్దకడుబూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**



పెద్దకడుబూరు మండలంను కరువు మండలంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి నందు వలన ఉపాధి పనిదినాలను 100నుండి 150రోజులకు పెంచడం జరిగిందని ఈ విషయాన్ని ప్రతికూలీ గుర్తుంచుకుని పూర్తి స్థాయి పనిదినాలు పనులకు రావాలని ఎంపిడిఓ నాగరాజు స్వామి ఉపాధి కలీలను కోరారు. శనివారం మండల పరిధిలోని బసలదొడ్డి గ్రామంలో అమలవుతున్న ఉపాధి పనులను ఏపిఓ చంద్రశేఖర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉండే ఉపాధి కూలీలు వలసలు పోకుండ ప్రభుత్వం అమలు చేసే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధి కూలీలకు త్వరలోనే చేసిన పనులకు వేతనాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మస్టర్‌లో పనులకు వచ్చే కూలీల పేర్లు మాత్రమే రాసుకోవాలని అలాకాకుండ ఇళ్ల దగ్గర ఉండి పనిరాని వారి పేర్లను మస్టర్‌లో రాస్తే పనికి వచ్చే వాళ్లకు సరైన వేతనాలు పడవని దీంతో కూలీలకు అన్యాయం జరుగుతుంది కాబట్టి పనికి వచ్చే వారికే హాజరు వేయాలని సిబ్బందిని కోరారు. మస్టర్‌లో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాటర్ స్టోరేజ్ కొరకు ప్రతి 10మీటర్లకు గుంతలుతవ్వి నీరు నిల్వ చేసుకునేలా చూడాలని కోరారు. దరఖాస్తు చేసుకున్న వారికి కొత్త జాబ్‌కార్డులు కూడా మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మీకాంత్, ఫీల్డ్ అసిస్టెంట్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## బెల్టుషాపులు నిర్వహిస్తే కేసులు నమోదు

**– అసిస్టెంట్ కమీషనర్**



**నందికొట్కూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** బెల్టు షాపులు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేసారని ప్రొహిబిషనరీ మరియు ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమీషనర్ ఆర్. హనుమంతరావు అన్నారు. శనివారం పట్టణంలోని ఎక్సైజ్‌శాఖ స్టేషన్‌ను అసిస్టెంట్ కమీషనర్ అకస్మిక తనిఖీ చేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లడుతు జిల్లా పరిధిలో నాటుసార, బెల్టుషాపులు, అక్రమమద్య రవాణా వంటి కేసులు భారీగా ఉన్నాయని, నందికొట్కూరు పరిధిలో 300 దాకా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని త్వరలో జరిగే జాతయ లోక్‌అదాలత్ పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించామని ఆయన తెలిపారు. మద ్యం దుకాణాలలో అధిక ధరలకు అమ్మితే మాకు సమాచారం ఇవ్వ వచ్చునని, అక్రమంగా ఇతర రాష్ట్రాల నుండి మద్యం రవాణా, బెల్టుషాపులపై ప్రత్యేక నిఘా పెట్టాలని అధికారులకు సూచించారు. నాటుసారా తయారి, అమ్మకాలపై నవోదయం2.0 కార్యక్రమం ద్వారా వారికి కౌన్సిలింగ్ తో పాటు, కరపత్రాలు, ర్యాలీలు చేసి వారిని చైతన్య వంతం చేసేందుకు అన్ని విధాల చర్యలు తీసుకుంటామన్నారు, కల్తికల్లు అని ఆరోపణలు వస్తే వెంటనే చర్యలు తీసుకొని శాంపిల్ తీసి ల్యాబ్‌కు పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జఫరుల్లా పాల్గొన్నారు.

## శాంతిరాం మెడికల్ కళాశాల నందు 14వ గ్రాడ్యుయేషన్ డే



**పాణ్యం ఫిబ్రవరి 22, ప్రభాతవార్తః** శాంతిరాం మెడికల్ కాలేజ్ నందు శనివారం 14వ గ్రాడ్యుయేషన్ డే ప్రోగ్రాం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ వి ఎస్ ఆర్ ఆంజనేయులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు వైద్య వృత్తిలో ఎలా రాణించాలి అని తెలియజేశారు అలాగే శాంతిరాం మెడికల్ కాలేజీ చైర్మన్ మిద్దె శాంతి రాముడు మాట్లాడుతూ ప్రతి ఒక్క వైద్యుడు మానవసేవే మాధవ సేవ అనే నినా నిదానంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో డాక్టర్ మాధవి లత డాక్టర్ రవిబాబు డాక్టర్ జవాన్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి మిద్దె రఘురాం అలాగే సాయంత్రం మెడికల్ కాలేజ్ అండ్ జనరల్ హాస్పిటల్ విభాగాలు హెచ్ఓడీలు పాల్గొన్నారు

## పిల్లల భవిష్యత్తుకు అంగన్వాడి కేంద్రాలు పునాదులు

**: ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రసన్న**



**చిప్పగిరి, ఫిబ్రవరి, 22, ప్రభాతవార్తః** అంగన్వాడి కేంద్రాలు చిన్నపిల్లలభవిష్యత్తుకు పునాదులని ఐసిడిఎస్ చిప్పగిరి మండలం సూపర్వైజర్ ప్రసన్న పేర్కొన్నారు. శనివారం స్త్రీ శ్రీ సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు మండలంలోని అంగన్వాడి టీచర్లకు శిక్షణ తరగతులను చిప్పగిరి జడ్పీహెచ్ స్కూల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా టీచర్లు వివిధ రకాల చాప్టర్లను వేసి దాగివున్న నైపుణ్యాన్నివెలికి తీశారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ ప్రసన్న మాట్లాడుతూ, జిల్లా పిడి , ఆలూరు సిడిపిఓ ఆదేశాల మేరకు క్షణా తరగతులను ఉదయము నుండి సాయంత్రం వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 120 రోజుల జ్ఞాన జ్యోతి కార్యక్రమం ద్వారా పలు అభివృద్ధి అంశాలను నాలుగవ రోజు శిక్షణా తరగతులలో తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఆరు రోజులపాటు తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముమ్ముందుకు ప్రభుత్వం అంగన్వాడి సెంటర్లను ప్రీస్కూల్ లో కలిపే ప్రయత్నంలో కూడా ఇవన్నీ యాక్టివిటీస్ తెలియజేస్తున్నట్లు తెలిపారు. కథలు పాటలు నాట్యాలు ద్వారా తెలియజేసి పిల్లల అభివృద్ధి, చిన్న తనం నుండి మంచి విద్యాబోధన పిల్లలకు నేర్పే విధంగా టీచర్లు అవగాహన కల్పించాలని సూపర్వైజర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయురాలు భారతి, నాగమణి, తో పాటు మండలంలోని అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## గ్రామీణ సమాజ సాధికారత నెరవేరేందుకు అవసరమైన సూచనలు ఇవ్వండి



**కర్నూలు విద ్య, ఫిబ్రవరి 22, ప్రభాతవార్తః** గ్రామీణ సమాజ సాధికారత నెరవేరేందుకు అవసరమైన ముఖ్య్య సూచనలు ఇవ్వాలని క్లస్టర్ యూనివర్శిటి వీసీ ఆచార్య సాయి గోపాల్ అన్నారు. శనివారం క్లస్టర్ యూనివరి ్శటి సిల ్వర్ జూబ్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు మార్చి 24, 25 తేదిల్లో జాతీయ స్థాయి సదస్సు ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ (ఐసిఎస్ఎస్ఆర్) వారి సహకారంతో అర్థశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ జి ఎల్లకృష్ణ నిర్వహించనున్నారు. ఈ జాతీయ సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర ్భంగా వీసీ ఆచార్య సాయి గోపాల్ మాట్లాడుతూ జాతీయ సదస్సులో అధిక సంఖ్యలో పరిశోధకులు, అధ్యాపకులు పాల్గొని సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశ్యమైన గ్రామీణ సమాజ సాధికారత నెరవేరేందుకు అవసరమైన సూచనలు చేయాలన్నారు. కార్యక్రమంలో సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డా. వివి సుబ్రమణ్యం కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా. బిఆర్ ప్రసాద్‌రెడ్డి, ఎగ్జామినేషన్స్ డీన్ డా. కె నాగరాజశెట్టి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఆహ్లాదాన్ని అందిస్తున్న మరకత లింగేశ్వరస్వామి దేవాలయం





**నంద్యాల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త ప్రతినిధి**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందికి ఆరు కిలోమీటర్ల దూరంలో వెలసిన గంగా గౌరీ సమేత మరకతలింగేశ్వరస్వామి దేవాలయం ఆహ్లాదానికి నిలయంగా మారింది. ఇక్కడ నవగ్రహదేవాలయం ఉండటం విశేషం. ఈ ఆలయాన్ని వైశ్యరత్న కనమర్లపూడి మసా ్తన్ రావు నిర్వహిస్తున్నారు. దేవాలయంలో నవగ్రహాలకు ఒక్కొ గర్భగుడి ఉండటం ప్రత్యేకత. కొన్నిచోట్ల మాత్రమే అరుదుగా కనిపించే స్వామి వారికి రుద్రాభిషేకం కలిగి ఉండటం ఒక విశేషం. పేరుమోసిన దేవాలయాల తరహా లోనే ఇక్కడ భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్నారు. భక్తులకు ఉదయం ఫలాహారం, మధ్యాహ ్నం స్వీట్‌తో కూడిన భోజనం అందిస్తున్నారు. చల్లటివాతావరణంతో పాటు విశాల ప్రాంగణంలో ఆలయం ఉంది. నక్షత్రవృక్షాలు ఉండటం విశేషం. నక్షత్ర మహాప్రదర్శన భక్తులకు మహానందం కలిగిస్తుంది. ఆలయానికి ప్రచారం లేకపోవడంతో ప్రాచుర్యం లోనికి రాలేదని నిర్వాహకులు పేర్కొంటున్నారు. భక్తులు గంగా గౌరీ సమేత మరకతలింగేశ్వరస్వామిని దర్శించి ఆలయపరిధిలోని ఆహ్లాద వాతావరణాన్ని ఆస్వాదించాలని వారు కోరుతునా ్నరు.

## నూతన పారా లీగల్ వాలంటీర్లకు అవగాహన సదస్సు



**నందికొట్కూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** పట్టణంలోని కోర్టు ఆవరణంలో శనివారం నూతన పారా లీగల్ వాలంటరీలకు జూనియర్ సివిల్ జడ్జి వి. దివ్య అవగాహన సదస్సు నిర్వహించి వారికి చట్టాల గురించి వివరించారు. అలాగే మార్చి 8వ తేదీన జరిగే నేషనల్ లోక్ అదాలత్‌లో ప్రజలందరు వారికి సంభంధించిన కేసులను రాజీ మార్గాన పరిష్కారించుకోవడానికి చక్కటి అవకాశమని దీనిని సద్వినియోగం చేసుకోవాలని జడ్జి తెలిపారు. అనంతరం సీనియర్ న్యాయవాదులు ఎం. వెంకటరాముడు, పి. శ్రీనువాసులు కొత్త వాలంటరీలకు ఉచిత న్యాయ సలహాలు గురించి వివరిస్తూ వాలంటరీ యొక్క విధులను ఎలా నిర్వర్తించాలో పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వెంకటేశ్వర్లు, మద్దయ్య, సోషెల్ వర్కర్ శోభారాణి, పారా వాలంటరీలు పాల్గొన్నారు.

## ఫారం ఎఫ్ తప్పకుండ అన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలి



**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్తః** స్కానింగ్ కేంద్రాలకు వచ్చే గర్భిణిల నుండి పూర్తిసమాచారం తీసుకొని ఫాం ఎఫ్‌లో సంతకం వివరాలు నమోదు చేసి ఫాం ఎఫ్ తప్పకుండా అన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా సంచార చికిత్స కార్యక్రమ నోడల్ అధికారి డాక్టర్ రఘు పేర్కొన్నారు. జిల్లా వైద్యఆరోగ్యశాఖ వారి అదేశాల మేరకు నగరంలోని మెడికవర్, సిఎస్ హాస్పిటల్ అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాలను అకస్మిక తనిఖీచేసి రిజిస్ట్రేషన్ రెన్యువల్‌కు సంబంధించిన ధృవపత్రాలను పరిశీలించారు. అనంతరం స్కానింగ్ సెంటర్లలో మిషన్లు, రిజిస్టర్‌లో నమోదు వాటి వరుస సంఖ్య తయారి కంపెనీల పేర్లను సరిపోల్చి చూశారు. కార్యక్రమంలో మెడికవర్ రెడియాలజిస్టు డాక్టర్ సంతోష్ వర్మ, మేనేజర్ మహేశ్వర్‌రెడ్డి, ప్రాజెక్షనిస్టు ఖలీల్ పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు రెండు గడ్డివాములు దగ్ధం

**:–రూ. లక్ష ఆస్థినష్టం :–ప్రభుత్వం ఆదుకోవాలంటున్న రైతులు**



**మంత్రాలయం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు రెండు గడ్డివాములు దగ్ధమైన సంఘటన నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో శనివారం జరిగింది. వివరాల మేరకు మంత్రాలయంకు చెందిన రైతులు సున్నం రామకృష్ణ, సున్నం రాగన్న అనేరైతులు తమ పశువులకు మేతనిమిత్తం పశుగ్రాసాన్ని గడ్డివాములుగా నిల్వవుంచారు. అయితే ఎలా జరిగిందో తెలియదు ప్రమాదవశాత్తు గడ్డివాముల నుండి మంటలు చెలరేగాయి. గమనించిన స్థానికులు మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అయితే రైతులకు అప్పటికే గడ్డివాములు పూర్తిగా కాలిపోయి జరగాలి ్సన నష్టం జరిగిపోయింది. తద్వారా రైతులకు సుమారు రూ. లక్ష నష్టం సంభవించినట్లు తెలిపారు. ప్రభుత్వం పశుగ్రాసాన్ని అందించి రైతులను ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఉయ్యాలవాడ నరసింహారెడ్డి త్యాగం మరువలేనిది జాయింట్ కలెక్టర్ డా.నవ్య

**కర్నూలు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గారు దేశం కోసం చేసిన త్యాగం మరువలేనిదని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య పేర్కొన్నారు. శనివారం ఉదయం 178 వ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలు లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జాయింట్ కలెక్టర్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గొప్ప స్వాతంత్ర సమరయోధుడు, గొప్ప విప్లవకారుడు అన్నారు.. మల్లారెడ్డి మరియు సీతమ్మ దంపతుల కుమారుడైన నరసింహారెడ్డి 1806 నవంబర్ 24న నంద్యాలలో రూపనగుడి గ్రామంలో జన్మించారన్నారు.. 1857లో ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం జరిగిందని అయితే అంతకు 10 సంవత్సరాల ముందే 1847లోనే నరసింహా రెడ్డి ఈస్ట్ ఇండియా



కంపెనీ మీద తిరుగుబాటు చేసిన చరిత్ర ఉందన్నారు.. ఈస్ట్ ఇండియా కంపెనీ మీద ఎదురుదాడి చేయడం,రైతులు కట్టే శిస్తుల పై వ్యతిరేక పోరాటం చేయడం ఆ విధంగా విప్లవకారుడిగా ప్రసిద్ధి చెందారన్నారు.... ఈస్ట్ ఇండియా కంపెనీ వారు రెవెన్యూ శిస్తు కోసం రైతులను పట్టిపీడించడం వీటన్నిటికీ అయిన తిరుగుబాటు చేయడం ద్వారా శిస్తుభరణాన్ని కూడా ఆపారన్నారు... ట్రెజరీని ముట్టడించి బ్రిటిష్ అధికారిని హత మార్చడం జరిగిందన్నారు.. అందుకు సంబంధించి అతని మీద కేసు పెట్టి ఉరి తీయడం ద్వారా అతను వీర మరణం పొందారన్నారు... ఈస్ట్ ఇండియా కంపెనీ వారికి ఏ మాత్రం భయపడకుండా హక్కుల కోసం పోరాడి ఆయన జీవితాన్ని అంకితం చేశారన్నారు... ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పోరాట పటిమ, వీరత్వం, పౌరుషం ప్రతి ఒకరికి ఆదర్శం, అనుసరణీయం, మార్గదర్శకం, స్ఫూర్తిదాయకం అన్నారు... సమాజం కోసం పనిచేయాలనే స్ఫూర్తిని ఇలాంటి గొప్ప వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.. స్వప్రయోజనం కోసం కాకుండా దేశం కోసం, సమాజం కోసం ప్రజల సంక్షేమ కోసం తిరుగుబాటు చేసి ప్రాణాలను అర్పించారన్నారు.. అతను కర్నూలు వాసి అవడం మనందరికి గర్వ కారణమన్నారు.. అంతకుముందు కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు, నంద్యాల పార్లమెంటు సభ్యులు శ్రీమతి బైరెడ్డి శబరి, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య లు స్థానిక ఏ క్యాంప్ లో ఉన్న ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డిఆర్ఓ సి వెంకట నారాయణమ్మ, కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్ర బాబు, డీఎంహెచ్వో శాంతి కళ, పర్యాటక శాఖ అధికారి విజయ, మెప్మా పీడీ నాగ శివలీల, ఎంప్లాయిమెంట్ అధికారి దీప్తి, తదితరులు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా నంద్యాల జిల్లా అభివృద్ధికి కృషి చేద్దాం

**- నంద్యాల ఎంపి బైరెడ్డిశబరి**

**నంద్యాల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యా జిల్లా అభివృద్ధికి టిడిపి, బిజెపి. జనసేనపార్టీలు కలిసికట్టుగా కృషిచేద్దామని నంద్యాల పార్లమెటు సభ్యురాలు, లోకసభ టిడిపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డా.బైరెడ్డిశబరి పిలుపునిచ్చారు. శనివారం బొమ్మలసత్రంలోని ఎంపి కార్యాలయంలో బైరెడ్డి శబరిని బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచిమధు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఎంతో నమ్మకాన్ని ఉంచుకున్నారని, వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండ సమస్యలు పరిష్కరించే దిశగా టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి ప్రణాళికలతో ముందుకు వెళ్లాల్సిన అవసరముందన్నారు. ప్రతిపథకం అమలుతో పాటు నామినేటెడ్ పదవుల్లో బిజెపి, జనసేనకు ఐదు శాతం అమలు చేయవలసిందేనని ఎంపి స్పష్టం చేశారు. ఉమ్మడి పార్టీ సమావేశాలు నిర్వహించడం వల్ల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. భవిష్యత్ ప్రణాళికతో ముందుకు సాగి ప్రజలకు మేలు చేద్దామని బైరెడ్డి శబరి సూచించారు.ఈ కార్యక్రమంలోబనగానపల్లె బిజెపి కన్వీనర్ బివి.సుబ్బారెడ్డి, నంద్యాల మూడవ పట్టణ బిజెపి అధ్యక్షులు లక్ష్మిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్‌లో ఘనంగా.. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి

**: 178వ వర్ధంతి వేడుకలు**



**నంద్యాల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త ప్రతినిధి**

ప్రముఖ స్వాతంత్ర్యసమరయోధులు, రేనాటిసూర్యుడిగా పిలువబడే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి దేశం కోసం చేసిన త్యాగనిరతిని డిఆర్ఓ రామునాయక్ కొనియాడారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 178వ వర్ధంతిని పురస్కరించుకుని కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా డిఆర్ఓ రామునాయక్ మాట్లాడుతూ బ్రిటిషు పాలకులను ఎదిరించి సాయుధపోరాటం చేసిన విప్లవవీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని సూచించారు. సాంప్రదాయ వ్యవసాయ వ్యవస్థలో బ్రిటిషు వారు చేసిన మార్పులకు వ్యతిరేకంగా నరసింహారెడ్డి గళం విప్పారన్నారు. 1806 నవంబరు 24న రూపనగుడిలో జన్మించి స్వాతంత్ర్యసాధన కోసం బ్రిటిషు పాలకులపై వ్యతిరేకంగా పోరాటం చేసి 1847 ఫిబ్రవరి 22న వీరమరణం పొందారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డిసేవాసంఘం ప్రతినిధులు రామక్రిష్ణారెడ్డి, మనోహర్‌రెడ్డి, తిరుపెంరెడ్డి, సాయిరాంరెడ్డి, శివకుమార్‌రెడ్డి, కలెక్టరేట ఏఓ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉయ్యలవాడ నరసింహారెడ్డి 178వ వర్ధంతి



**కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**

స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యలవాడ నరసింహారెడ్డి 178వ వర్ధంతి సందర్భంగా ఏ క్యాంపు నందు గల ఉయ్యలవాడ నరసింహారెడ్డి విగ్రహానికి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటీష్ దుష్టపరిపాలనను ఎదిరించి తిరుగుబాటు చేసిన తొలివీరుడు అన్నారు. రాయలసీమలో రాయలకాలం నుండి పాలెగాళ్లు ప్రముఖమైన స్థానికులుగా ఉండేవారని అలాంటి వారిలో ఉయ్యలవాడ నరసింహారెడ్డి కూడ ఒకరన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సారా వ్యాపారస్థులకు బెల్లం సరఫరా చేస్తే జైలుకు తరలిస్తాం



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి22, ప్రభాతవార్త:**

సారా వ్యాపారస్థులకు బెల్లం సరఫరా చేస్తే జైలు శిక్ష తప్పదని ఆదోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె.సైదుల్ హెచ్చరించారు. ఈమేరకు శనివారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో పట్టణంలోని బెల్లం వ్యాపారస్థులతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. బెల్లం వ్యాపారం చేసేటప్పుడు అవసరమైన వారికి ఐదు కేజీలు తప్పా అధికంగా విక్రయించకూడదన్నారు. ఆధార్ కార్డులను సేకరించి వారి వివరాల ఆధారంగా విక్రయించాలన్నారు. అత్యధిక మొత్తంలో బెల్లం నాటుసారా తయారు చేసే వారికి విక్రయించినట్లయితే శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అధిక మొత్తంలో బెల్లం కొనుగోలు చేసే వారి వివరాలను ఎప్పటికప్పుడు తమకు తెలియజేయాలన్నారు.

**- పది లీటర్ల నాటుసారా స్వాధీనం :** నవోదయం 2.0లో భాగంగా శనివారం ఆదోని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పది లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ సైదుల్ తెలిపారు. ఆదోని పట్టణంలోని బోయగేరికి చెందిన బోయ శ్రీనివాసులు అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఎవరైనా అక్రమంగా నాటుసారా తయారు చేసినా, అమ్మినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు.

## గొర్విమానుపల్లెలో ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ పర్యటన

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి22, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని గొర్విమానుపల్లె గ్రామంలో ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ శనివారం పర్యటించారు. వివరాల్లోకి వెళితే ఈనెల 4వ తేదిన వర్రా సునీత(20) భర్త మొలక శ్రీనాథ్ మరియు తన మామ శ్రీనివాసులు ఇద్దరు అనుమానంతో వేధిస్తున్నారని వారి వేధింపులు తాళలేక ఈనెల 4వ తేదిన గడ్డి మందు తాగి కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ ఈనెల 20వ తేదిన మృతి చెందిన విషయం విధితమే. సదరు కేసుకు సంబంధించి విచారణ నిమిత్తం డీఎస్పీ ప్రమోద్ గొర్విమానుపల్లె గ్రామానికి వచ్చి మృతురాలి కుటుంబ సభ్యులను విచారించి ముద్దాయి ఇంటిని మరియు గ్రామంలోని ఎస్సీ కాలనీలో పర్యటించడం జరిగింది. డీఎస్పీ వెంట కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు, పోలీసులు తదితరులు ఉన్నారు.

# రసాభాసగా.. కౌన్సిల్..!

**: గుజిరి ఫైల్ ఎక్కడ.**

**: ఆఫీసులో ఫైళ్లు తారుమారవుతున్నాయి.**

**: నేను ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తా.**

**: కౌన్సిలర్ లలితమ్మ.**



**ఆదోని ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**

రసాభాసగా.. కౌన్సిల్ సమావేశం శనివారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ శాంత అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్ లలితమ్మ మున్సిపల్ కార్యాలయంలోని పాత సామాన్లను అమ్మిన ఫైల్ ఎక్కడ ఉన్నాయని దాదాపు 26 లక్షల విలువ చేసే సామాన్లను అమ్మితే లెక్కల్లో మాత్రం రెండు నుంచి మూడు లక్షల మాత్రమే చూపిస్తున్నారని వాటికి సంబంధించిన ఫైల్ ఎక్కడ ఉన్నాయని అది ఎవరబ్బా సొమ్ము అని నిలదీశారు. కౌన్సిలర్లు ఇలాంటి అసభ్య పదజాలను మాట్లాడకూడదని వైస్ చైర్మన్ నరసింహులు కౌన్సిలర్ సందీప్ రెడ్డి కౌన్సిలర్లు చైర్మన్ పోడియం దగ్గరకు వెళ్లి ఆమెను కౌన్సిలింగ్ నుంచి సస్పెండ్ చేస్తారా లేక క్షమాపణ చెప్పిస్తారని అని కాసేపు కౌన్సిల్ సమావేశం రస బసంగ నడిచింది కౌన్సిలర్ లలితమ్మ క్షమాపణ చెప్పడంతో మళ్లీ కౌన్సిల్ సమావేశం ప్రారంభించారు మున్సిపల్ కార్యాలయంలో చాలా ఫైళ్ళు మాయమవుతున్నాయని ఈ విషయంపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని కౌన్సిలర్ .. లలితమన్నారు. మున్సిపల్ మరుగుదొడ్ల రూములకే డోర్లు ఏర్పాటు చేయించుకోలేని మనం ఇక ఆదోని పట్టణాన్ని ఇంకా ఎక్కడ అభివృద్ధి చేసుకుంటామని మరుగుదొడ్లను కౌన్సిలర్ బాలాజీ సభ్యులందరకు చూయించి అన్నారు.రంజాన్ పండగను దృష్టిలో పెట్టుకొని మసీదులో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అదేవిధంగా సమ్మర్ వస్తుంది పట్టణంలో ప్రజలకు నీటి సమస్య లేకుండా అధికారులు చూడాలని కౌన్సిలర్లు కోరారు

## సారా మహమ్మారితో కుటుంబాలు చిన్నాభిన్నం..

**- చట్టాన్ని అతిక్రమిస్తే పీడీ యాక్టు కేసులు నమోదు..: ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ**

**కోసిగి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

నాటుసారాతో జీవితాలు ఛిన్నాభిన్నమవుతాయని సారా వద్దు..ఆరోగ్యమే ముద్దు అని ప్రొహిబిషన్, ఎక్సైజ్ కోసిగి సర్కిల్ సీఐ భార్గవరెడ్డి పేర్కొన్నారు..రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నవోదయం 2.0 కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంబించిన నేపథ్యంలో ఎక్సైజ్ సీఐ భార్గవరెడ్డి నవోదయం2.0 వివరాలను వెల్లడించారు..దీని ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే ఐదు విడుతలుగా ఐదు నెలల్లో ఒక్క నెల ఒక్కో కార్యక్రమం చేపట్టి సారా వల్ల జరిగే అనార్థాలు ప్రమాదాలుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి అన్ని ప్రభుత్వ శాఖలవారి సంయుక్తంగా కలుపుకుని కళాజాత బృందాలతో కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు.. ఏ,బి,సి కేటగిరిలగా విభజించి సారా తయారీ అమ్మకాలు సరఫరా, తదితర వాటిపైన చర్యలు చేపడతామని తెలిపారు.. ఇప్పటికే కోసిగి సర్కిల్‌లో ఎన్‌డిపిఎల్ డిపిఎల్ కేసులలో కొంత మందిని బైండోవర్‌చేసినట్లు తెలిపారు..వీరు మరొకసారి నిబంధనలు ఉల్లంఘించి పాత నేరాలకు పాల్పడితే వీరిపైన పీడీ యాక్ట్ కేసు నమోదులకు సిఫారస్ చేస్తామన్నారు.అదే విధంగా పాత ముద్దాయిలపైన నిరంతరం నిఘా ఉంచి ఎప్పటికప్పుడు చర్యలు చేపడతామన్నారు..ఎక్సైజ్ నేరాలపై 9440902580 నెంబరుకుకాల్ చేస్తే వెంటనే చర్యలు చేపడతామని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు..నాటుసారా తయారీకి ఉపయోగించే బెల్లం వ్యాపారులపై కేసులతో పాటు నిబంధనలు అతిక్రమిస్తే వారిపైన కూడా బైండోవర్ కేసులు నమోదు చేస్తామన్నారు.. బైండోవర్ అనంతరం వారిలో మార్పు వచ్చి ప్రశాంత జీవనం కొనసాగిస్తామని అనుకున్నప్పుడే వారికి ప్రభుత్వం తరుపున బ్యాంకుల్లో సబ్సిడీ లోన్లు మంజూరు చేసి వారి నైపుణ్యతను తగినట్టుగా ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు..



**కోసిగి సర్కిల్ పరిధిలోని పెద్దకడబూరు:** మండలంలోని హనుమాపురం గ్రామంలో సీఐ భార్గవరెడ్డి నేతృత్వంలో పెద్దకడబూరు ఎస్ఐ నిరంజన్‌రెడ్డి, కోసిగి ఎక్సైజ్ ఎస్ఐ కార్తీక్‌సాగర్‌ల నాటుసారా రహిత సమాజ నిర్మాణం కొరకు.. అవగాహన కార్యక్రమం నిర్వహించారు..పేదలు నాటుసారా తాగి ఇల్లు ఒళ్లుగుల్ల చేసుకుంటున్నారని భార్గవరెడ్డి సమావేశంలో వివరించారు..యువకులు డ్రగ్స్, గంజాయిలాంటి మత్తుకు బానిసలై వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు..సారా తయారీని మానుకోకపోతే అలాంటి వారి జాబితాను తయారు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు..

# ప్రజల దాహార్తీనీ తీర్చేందుకు చలివేంద్రం ప్రారంభం

**: ఆకుల సలాం సేవలు యువతకు ఆదర్శంగా నిలవాలి**

**: శ్రీశైలం మాజీ ట్రస్టుబోర్డు చైర్మన్ వంగాల శివరామిరెడ్డి**

**: టిడిపి మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాషా**

**ఆత్మకూరు,ఫిబ్రవరి22,ప్రభాతవార్త:**

వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పట్టణాలకు చేరుకోని వివిద రకాల పనలపై తిరిగి వెళ్తాంటారు. ప్రజల దాహార్తీనీ తీర్చేందుకు శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో పట్టణంలోని ఎన్‌టిఆర్ సర్కిల్‌లో శనివారం ప్రముఖ రియల్‌ఎస్టేట్ వ్యాపారి స్వచ్ఛంద సేవా సామాజిక వేత ఆకుల సలాంబాష ఆద్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి సీనియర్ నాయకులు శ్రీశైలం ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ వంగాల శివరామిరెడ్డి, మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాషల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు మాట్లాడుతూ శ్రీశైలం పాదయాత్రగా ఎంతో మంది శివస్వాములు, ప్రజలు తరలి వెళ్తున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకోని ప్రజల దాహార్తీనీ తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం మంచి శుభపరిణామని తెలిపారు. ఆర్థిక స్థోమత లేని నిరుపేద కుటుంబాలకు ఎంతో మందికి ఆర్థిక సహాయం అందించి స్వచ్ఛందంగా తమ వంతు సహాయ సహకరాలు చేస్తూ ప్రజలో సేవా కార్యక్రమాలు చేపట్టిన ఆకుల సలాం బాష నేటి యువతరానికి ఆదర్శంగా నిలిచారని కొనియడారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ సీనియర్ నాయకులు రాంమూర్తి, జనసేన పార్టీ నాయకులు శ్రీరాములు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే గ్రీవెన్స్‌కు సమస్యల వెల్లువ

**పాములపాడు (రూరల్), ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**

పాములపాడు ఎంపీడిఓ కార్యాలయం నందు శనివారంనిర్వహించిన ఎమ్మెల్యే గ్రీవెన్స్‌కు వివిధ గ్రామాల నుండి నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్యకు సమస్యలతో కూడిన వినతిపత్రాలు అందజేశారు. భానుముక్కల గ్రామంలో ఓవర్‌హెడ్ ట్యాంకు శిథిలావస్థకు చేరుకుందని వాటి స్థానంలో మరొకటి నిర్మించాలని సర్పంచ్ వెంకటేశ్వర్‌రావు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. 340సి జాతీయ ప్రధాన రహదారి పాములపాడు నుండి చెలిమిల్లకు వెళ్లే అండర్ పాస్ బ్రిడ్జి ఎత్తు పెంచాలని లింగాల సర్పంచ బాలమల్లేశ్వర్‌రెడ్డి, చెలిమిల్ల సర్పంచ్ కోట్ల చంద్రారెడ్డి, ఎంపిటిసి సురేష్, సిపిఎం మండల కార్యదర్శి సామన్న ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేశారు. పాములపాడు బస్టాండ్ కేంద్రంలో వివిధ గ్రామాల నుండి వచ్చే మహిళలకు మరుగుదొడ్లు నిర్మించాలని మిట్టకందాల గ్రామానికి చెందిన అడ్వకేట్ బతుకులయ్య ఎమ్మెల్యేకు వినతి అందజేశారు. భానకచర్ల, గుండాలనట్టు, పాత భానకచర్ల గ్రామాల్లో ఇళ్లస్థలాలు లేనివారికి ఇంటి స్థలాలు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా నాయకులు రమేష్ బాబు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. వానాల గ్రామంలో నాడు నేడు కింద మంజూరయిన హైస్కూల్ అదనపు గదుల నిర్మాణాలు పూర్తిచేయాలని వాడాల జనార్ధన్‌రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. పాములపాడు దళిత కాలనీల్లో కరెంట్ పోల్స్ వేయాలని, తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లాలంటే చాల ఇబ్బందిగా ఉందని సిసి రోడ్డు నిర్మించాలని మాలమహానాడు రాయలసీమ అధ్యక్షులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన వినతులను ఎమ్మెల్యే స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే అధికారులతో సమీక్ష నిర్వహించి గ్రీవెన్స్‌కు వచ్చిన ధరఖాస్తులను అయా శాఖల అధికారులు చిత్తశుద్ధితో పరిష్కరించేందుకు కృషిచేయాలన్నారు. పంచాయితీరాజ్ శాఖ కింద ఉన్న సచివాలయాలు, అర్భికేలు, పెండింగ్‌లో ఉన్నవాటన్నింటిని సత్వరమే పూర్తిచేయాలన్నారు. కాంట్రాక్టర్లు ముందుకు రానట్లయితే వారి స్థానంలో కొత్తవారికి అప్పగించి పెండింగ్ పనులు పూర్తిచేయాలన్నారు. ఎన్‌ఆర్‌జిఈఎస్ జాతీయ గ్రామీణ ఉపాధి హామి అధికారులు క్షేత్రస్థాయిలో రాజకీయాలకు అతీతంగా పనులు కల్పించి ఫీల్డ్ అసిస్టెంట్‌లు అవినీతికి పాల్పడకుండా చూడాలన్నారు. నిజాయితీగా పనిచేసేవారినే మేటీలుగా నియమించాలన్నారు. ఐకేపీ వెలుగు అధికారులు గ్రామాల్లో మహిళలకు ప్రొత్సాహకంగా రుణాలు ఇచ్చి వారి అభివృద్ధికి తోడ్పడాలన్నారు. 30 గ్రూపులకు గ్రామైక్య సంఘాలను ఏర్పాటు చేయాలన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్




అధికారులు గ్రామ సర్పంచ్‌లతో కో-ఆర్డినేషన్‌గా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే గ్రీవెన్స్ ద్వారా సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రతి శనివారం ఎమ్మెల్యే గ్రీవెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడిఓ చంద్రశేఖర్, తహశీల్దార్ సుభద్రమ్మ, టిడిపి నాయకులు వెంకటేశ్వర్‌రావు, హరినాధ్‌రెడ్డి, రవీంద్రనాద్‌రెడ్డి, గోవింద్, జనార్ధన్‌రెడ్డి, రాము చౌదరి, స్వాములు, బాలమల్లేశ్వర్‌రెడ్డి, కృష్ణయ్య, సర్పంచ్ రామస్వామి, సురేష్, ఉపేంద్ర, నబిరసూల్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, వివిధ శాఖల మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఊట కాల్వ సమస్య పరిష్కరించాలని..

**: ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి రైతుల వినతి ..**



**నంద్యాల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల జిల్లాలో రైతులను ఇబ్బంది పెడితే ఊరుకునేదిలేదని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్పష్టం చేశారు. ఆళ్లగడ్డ మండలం బత్తులూరు, బృందావనం, విజయనగరం గ్రామాల్లోని ఊట కాల్వ శిదిలావస్థకు చేరుకోవడంతో మా గ్రామాలకు కేసి కెనాల్ ద్వారా ఆయకట్టుకు సాగునీరు, తాగు నీరు అందడం లేదని, ఊట కాల్వ సమస్యకు పరిష్కారం చూపించాలని ఆయా గ్రామాల రైతులు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి వినతి పత్రం ద్వారా శనివారం నంద్యాల ఎంపీ కార్యాలయంలో మొరపెట్టుకున్నారు. రైతుల సమస్యలు విన్న వెంటనే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్పందించి కే సి కెనాల్ ఈ ఈ ప్రతాప్ తో ఫోన్ ద్వారా మాట్లాడుతూ బత్తులూరు, బృందావనం, విజయనగరం గ్రామాల ప్రజలను ఇబ్బందిపెట్టే, నష్టం కలిగించే ఊట కాల్వ సమస్యను వెంటనే పరిష్కరించాలని, 15 రోజుల్లో సమస్యకు పరిష్కారం చూపకుంటే తాను ఊట కాల్వ వద్దకు వెళ్లతానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కేసి కెనాల్ ఈ ఈ కి స్పష్టం చేశారు. రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని ఎంపీ ఆదేశించారు. ఎంపీ శబరికి వినతి పత్రం అందించిన బత్తులూరు గ్రామ పెద్దలు కె. చిన్న వెంకటసుబ్బారెడ్డి, పార్థసారథిరెడ్డి, ఇరిగెల మహేశ్వరరెడ్డి, బి. నాగేషుడు తదితరులు ఉన్నారు.

## వాల్మీకీ బోయలను ఎస్టీ జాబితాలో చేర్చండి

**: ఎమ్మెల్యే గిత్తా జయసూర్యకు వినతి..**



**నందికొట్కూరుటౌన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :**

వాల్మీకీ బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని, ఈ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించాలని కోరుతూ శనివారం నందికొట్కూరు నియోజకవర్గ మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి అధ్యక్షుడు నల్లబోతుల రాముడు, తంగెడంచ మాజీ సర్పంచ్ పిక్కిలి శ్రీనివాసులు, మహర్షి సమితి ప్రధాన కార్యదర్శి మిట్టకందాల శివశంకర్‌తో పాటు పలువురు నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్యకు అల్లూరు గ్రామంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ వాల్మీకి బోయల సమాజానికి గతంలో అన్యాయం జరిగిందన్నారు. ఎస్టీ హోదాలో ఉన్న తమను తొలగించారని, తమకు సామాజిక న్యాయం కల్పించి తమను మళ్లీ ఎస్టీ జాబితాలో చేర్చి తమ హక్కులను పరిరక్షించాలని కోరారు. ఈ విషయంపై ఎమ్మెల్యే గిత్తా జయసూర్య మాట్లాడుతూ బోయ వాల్మీకుల డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, ఈ అంశాన్ని అసెంబ్లీలో కూడా ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోయ వాల్మీకి సంఘం నాయకులు రాముడు, శ్రీనివాసులు నాయుడు, దామోదర్‌నాయుడు, తరిగోపుల ఎల్లమ్మ నాయుడు, మధుసూదన్ నాయుడు, వెంకటేష్, రమణ, వెంకటసుబ్బయ్య, బొల్లవరం రవి తదితరులు పాల్గొన్నారు.

## పొరపాట్లకు తావులేకుండా రీసర్వే నిర్వహించాలి

**- సబ్ కలెక్టర్ మౌర్య భరధ్వాజ్**

**గోనెగండ్ల ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**

పొరపాట్లను తావులేకుండా నియమ నిబంధనల ప్రకారం రీ సర్వే ప్రక్రియ చేపట్టాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరధ్వాజ్ మండల అధికారులను ఆదేశించారు.రీ సర్వే పైలెట్ ప్రాజెక్టు గా ఎంపికైన గోనెగండ్ల మండలంను ఆయన శనివారం రీ సర్వే జరుగుతున్న తీరును,రికార్డులను ఆయన పరిశీలించారు.మండలంలో ఇప్పటి వరకు గ్రామసభలలో ఏ సమస్యలు వచ్చాయి అందులో ఎన్ని సమస్యలను పరిష్కరించారు.రెవెన్యూ సభలు ఎన్ని జరిగాయి అందులో ఎన్ని రైతుల నుంచి ఎన్ని సమస్యలు వచ్చాయి అందులో ఎన్ని పరిష్కరించారు.ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి,స్పందన లో సమస్యల పరిష్కారాం ఏవిధంగా జరుగుతుందని సబ్ కలెక్టర్ ఆరా తీశారు.వివరాలు అడిగి తెలుసుకున్నారు.సర్వే జరిగే సమయంలో ముందుగా రైతులకు నోటీసులు ఇచ్చి వారికి తగిన సమయంలో కూడా ఇవ్వాలని తరువాత వారి సమక్షంలోనే సర్వే అధికారులు సర్వేలు చేయాలని ఆదేశించారు.సర్వే జరుగుతున్నపుడు ఎడిటింగ్ లో పోటోలు తీయాలన్నారు.సర్వే సమయంలో వీఆర్వో అక్కడే ఉండాలన్నారు.సర్వే రికార్డులు,మాప్‌లను ఆయన పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కుమారస్వామి,సిబ్బంది పాల్గొన్నారు.

